




# ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
12-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 09
సంచిక: 243

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD





## మే 20 నుంచి టీఆర్ఎస్ జెండా పండుగలు

- నెల రోజుల పాటు వాడవాడలా టీఆర్ఎస్ జెండా పండుగలు
- రాజధాని నుంచి గ్రామస్థాయి వరకు జెండా పండుగ
- పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జెండా పండుగ

2లో

## కాల్పుల విరమణ గాల్లో దీపం

- అది ఎప్పుడైనా ముగిసిపోవచ్చు
- యుద్ధం ఏ క్షణంలోనైనా మొదలుకావొచ్చని ట్రంప్ పరోక్ష వ్యాఖ్య





# భారత్ ఎవరికీ తలవంచదు

## ఏ ప్రపంచశక్తీ భారత ప్రగతిని అడ్డుకోజాలదు

- సోమనాథ్ అమృత్‌మహోత్సవ్ కార్యక్రమంలో మోదీ వ్యాఖ్య
- సోమనాథ్ ఆలయంలో మహాపూజ చేసిన ప్రధాని
- వీర్ హమీర్జీ సర్కిల్ వద్ద భారీ రోడ్‌షో
- ఆకట్టుకున్న సూర్యకిరణ్ ఏరోబాటిక్ బృందం వైమానిక విన్యాసాలు

సోమనాథ్(గుజరాత్): అమెరికా వంటి అగ్రరాజ్యాలకు సైతం ఏమాత్రం బెదరక భారత్ తన లక్ష్యసాధనలో సఫలీకృతమైందని ప్రధాని మోదీ శ్లాఘించారు. 1998లో పోఖ్రాన్ అణుపరీక్షలపై అమెరికా ఒత్తిళ్లు ఉన్నప్పటికీ భారత్ ఏమాత్రం తన సంకల్పాన్ని సడలనివ్వలేదని మోదీ గుర్తుచేశారు.



## తెలంగాణ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి నియామకం

- ఆరుగురు సభ్యులను కూడా నియమించిన ప్రభుత్వం
- సభ్యుల్లో కాసోజు శంకరమ్మ, చిట్యాల శ్వేత తదితరులు

2లో

## తెలంగాణకు హెచ్చరిక..

- 47 డిగ్రీలకు చేరనున్న ఉష్ణోగ్రతలు
- తెలంగాణలో మంగళవారం నుంచి మళ్లీ పెరగనున్న ఉష్ణోగ్రతలు
- తూర్పు తెలంగాణలో 47 డిగ్రీలకు చేరే అవకాశం
- రాబోయే పది రోజుల పాటు పలు జిల్లాల్లో తీవ్ర వడగాల్పులు
- మహబూబాబాద్ జిల్లాలో వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులు

2లో

# పొదుపు మంత్రం జపించిన ప్రధానిపై సీఎం రేవంత్ ధ్వజం

- గాలి తిని, గాల్లో బతకమని చెప్పి వెళ్లారు.. కేంద్రానికి దశ దిశ లేదు..
- అనుభవ రాహిత్యం, అహంకారంతో దేశాన్ని సంక్షోభంలోకి నెడుతున్నారు
- తమను వ్యతిరేకించే వారిని ఖతం చేయడమే బీజేపీ విధానం
- మావోయిస్టులు, ముస్లింలు, కమ్యూనిస్టులు ఈ దేశ పౌరులు కాదా?
- మీడియాతో ముఖ్యమంత్రి సుదీర్ఘ చిట్‌చాట్

హైదరాబాద్: ప్రధాని మోదీ తన అసమర్థ పాలన, విదేశాంగ విధానంలో వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రజల జీవనంపై అప్రకటిత నిషేధం ప్రకటించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. 'బంగారం కొనొద్దు.. వెకేషన్‌కు వెళ్లొద్దు.. నూనె తినడం తగ్గించాలంటూ ప్రధాని ప్రజలకు పిలుపునివ్వడం బాధ్యతా రాహిత్యం. మోదీ ప్రభుత్వ వైఫల్యం, అసమర్థ విధానాలే ఇందుకు కారణం. విదే శాంగ విధానంలో కేంద్రం పూర్తిగా విఫలమైంది. అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి, వారి సూచనలు సలహాలు తీసు కోకుండా



# ఢిల్లీలో గట్టిగా గళం వినిపించిన సీఎం చంద్రబాబు

## ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన

- కేంద్ర మంత్రులు అమిత్ షా, సీఆర్ పాటిల్‌తో భేటీ
- 2027 నాటికి పోలవరం పూర్తి చేసేందుకు సహకరించాలని కేంద్రానికి విజ్ఞప్తి
- ఆలమట్టి డ్యామ్ ఎత్తు పెంచవద్దని, యథాతథ స్థితిని కొనసాగించాలని వినతి
- పెండింగ్ నిధులు, విభజన హామీలను నెరవేర్చాలని కోరిన సీఎం
- 'హర్ ఖేత్ కో పానీ' పథకం కింద రూ.285 కోట్లు విడుదల చేయాలని అభ్యర్థన




## నేడు అనంతపురం జిల్లా పామిడికి వైఎస్ జగన్



అమరావతి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం అనంతపురం జిల్లా పామిడిలో పర్యటించనున్నారు. ఏడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ ఎం.వీరాంజనేయులు కుమార్తె లిఖిత, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎ.మధుసూదన్ కుమారుడు చైతన్యమిత్రల వివాహం ఇటీవల జరిగింది. మంగళువారం ఉదయం 11 గంటలకు పామిడిలోని వీరాంజనేయులు నివాసంలో ఏర్పాటు చేసిన వివాహ రిసెప్షన్‌లో వైఎస్ జగన్ పాల్గొననున్నారు.

## ప్రధాని మా ఇంటికి రావడం గొప్ప విశేషం


### మరచిపోలేని అనుభూతిని పొందాం

### ఎక్స్ వేదికగా చంద్రబాబు, లోకేశ్ భావోద్వేగం



అమరావతి: హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తమ నివాసానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ రావడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ భావోద్వేగంగా స్పందించారు. సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పోస్టు చేస్తూ ప్రధాని పర్యటనను ప్రత్యేకమైన సందర్భంగా వారు అభివర్ణించారు.

2లో



## బెంగాల్ సీఎం సంచలన నిర్ణయం

# మే 20 నుంచి టీఆర్ఎస్ జెండా పండుగలు

తమ పార్టీ భావజాలాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేందుకు నెల రోజుల పాటు వాడవాడలా జెండా పండుగలు నిర్వహించనున్నట్లు కవిత నేతృత్వంలోని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) ప్రకటించింది. ఈ మేరకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా మే 20 నుండి జూన్ 20 వరకు రాష్ట్ర రాజధాని, జిల్లా కేంద్రాలతో పాటు నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి వరకు పెద్ద ఎత్తున టీఆర్ఎస్ జెండా పండుగ నిర్వహిస్తామని తెలిపింది. పార్టీ ఆవిర్భావ సభలో తెలిపిన పార్టీ విధానాలను, పాంచజన్య సిద్ధాంతాలను ప్రజలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు వివరిస్తారని వెల్లడించింది. నేడు తెలంగాణ ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఎక్కడికక్కడ గళమెత్తవలసిందిగా పార్టీ నాయకులను కార్యకర్తలకు ఇప్పటికే సూచించినట్లు తెలిపింది. అందులో భాగంగా రాష్ట్రస్థాయి అంశాలతో పాటు స్థానిక సమస్యల పట్ల కూడా అక్కడి శ్రేణులు స్పందించడం, అవసరమైనచోట పోరాటానికి సిద్ధంగా ఉంటారని తెలిపింది. టీఆర్ఎస్ జెండా పండుగలో భాగంగా కార్యకర్తలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరువ కావాలని పిలుపునిచ్చింది. కలిసి వచ్చే వారిలో సమాజం పట్ల బాధ్యత, అంకితభావం కలిగిన చురుకైన కార్యకర్తలతో సమస్యలపై పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపింది. రాజకీయ చైతన్యం నిండిన ఒక బలమైన జన సమూహాన్ని ప్రజా ఉద్యమాల కోసం నిర్మిద్దామని పిలుపునిచ్చింది.

## ప్రధాని మా ఇంటికి రావడం గొప్ప విశేషం

ప్రధాని మోదీకి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మీయ స్వాగతం పలకడం గొప్ప గౌరవంగా భావిస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ మేరకు సీఎం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. తమ కుటుంబం ఎప్పటికీ మర్చిపోలేని, ఒక మధుర జ్ఞాపకంగా నిలిచిపోయే సాయంత్రం ఇదని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ రోజు తమ నివాసంలో ప్రధాని మోదీకి ఆతిథ్యం ఇవ్వడం తమకు లభించిన గొప్ప గౌరవం, సంతోషమని చెప్పుకొచ్చారు. ఆప్యాయత, అనురాగంతో ప్రధాని తమతో గడిపిన ఈ సందర్భం తమ అందరికీ ఎంతో ప్రత్యేకమని వ్యాఖ్యానించారు. తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంలో మోదీ అందిస్తున్న నిరంతర ప్రోత్సాహానికి, మద్దతుకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు చెప్పారు. హైదరాబాద్‌లోని తమ ఇంటికి ప్రధాని మోదీని స్వాగతించడం గొప్ప విశేషమని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. మోదీ తమ కుటుంబానికి అందించిన ఆప్యాయత, ఆశీర్వాదాలకు కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబంలోని మూడు తరాలు ప్రధానితో కలిసి ఉండటం ముఖ్యంగా గుర్తుండి పోయే మధుర జ్ఞాపకమని చెప్పుకొచ్చారు. మోదీ.. తన కుమారుడు నారా దేవన్ష్‌ను ఆశీర్వదించడం నిజంగా గొప్ప అదృష్టమని తెలిపారు. ఎప్పటిలాగే, తాను దేశంపై ఆయన అచంచలమైన నిబద్ధతతో ప్రేరణ పొందానని అన్నారు. ప్రజల సేవలో మరింత కష్టపడి తాను పనిచేయడానికి మోదీ నుంచి స్ఫూర్తి పొందానని తెలిపారు. ఇలాంటి క్షణాలు జీవితాంతం ఎంతో గుర్తుండి పోతాయని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## కాల్పుల విరమణ గాల్లో దీపం

వాషింగ్టన్: పశ్చిమాసియాలో ఇరాన్‌తో కొనసాగుతున్న తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందాన్ని బలవంతంగా కొనసాగిస్తున్నామని, అది గాల్లో దీపంలా తయారైందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యానించారు. "కాల్పుల విరమణ సమర్థంగా అమలుకావట్లేదు. కాల్పుల విరమణ అనేది అత్యంత బలహీనంగా ఉంది. ఒక రకంగా అది ఐసీయూలో వెంటిలేటర్ మీద ప్రాణాధార వ్యవస్థ మీద నడుస్తోంది. అది ముగిసిపోయే అవకాశాలే చాలా ఎక్కువ"అంటూ యుద్ధం ఏ క్షణంలోనైనా మొదలుకావొచ్చని ట్రంప్ పరోక్ష సంకేతాలిచ్చారు. ఇరాన్ పంపిన ప్రతిపాదనలను వెనువెంటనే తిరస్కరించానని ట్రంప్ వెల్లడించారు. 'స్పష్టమైన నిర్ణయాలు తీసుకోలేని ఇరాన్ నాయకత్వం మధ్యవర్తుల ద్వారా కొన్ని చెత్త ప్రతిపాదనలను తాజాగా నా ముందుకు తెచ్చింది. అందుకే వాటిని పూర్తిగా చదవకుండానే నిర్దాక్షిణ్యంగా తిరస్కరించా. అవి నాకు అస్సలు నచ్చలేదు. ఆ ప్రతిపాదనలు ఏమాత్రం ఆమోదయోగ్యంగా లేవు"అని అన్నారు. ఇరాన్ నాయకత్వ ఆలోచనా ధోరణిపై ట్రంప్ మాట్లాడారు. "ప్రతిపాదనలు ఇచ్చిపుచ్చుకోవడం, మా మిత్రదేశాలపై క్షిపణులు, డ్రోన్ల దాడులతో నేను ఇబ్బంది పడతానని, ఏం చేయాలో తోచక పిచ్చెక్కుతుందని ఇరాన్ భావిస్తోంది. నాపై ఒత్తిడి ఉంటుందని అనుకుంటున్నారు. వాస్తవానికి మాపై ఎలాంటి ఒత్తిడి లేదు. మేం విజయం సాధించబోతున్నాం. నా దగ్గర అద్భుతమైన ప్రణాళిక ఉంది. సైనికపరంగా ఇరాన్‌ను ఎప్పుడో ఓడించాం.

## తెలంగాణ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి నియామకం

తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి నియమితులయ్యారు. మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్, ఆరుగురు సభ్యులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. సభ్యులుగా కాసోజు శంకరమ్మ, చిట్యాల శ్వేత, శశికళ యాదవ రెడ్డి, సదాలక్ష్మి, రాధాబాయి, ఉజ్మా షకీరాలను నియమించారు. వీరి పదవీకాలం ఐదేళ్ల పాటు ఉంటుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ రాష్ట్రంలోని మహిళల హక్కులను పరిరక్షించడానికి, వారిపై జరుగుతున్న అన్యాయాలు, వేధింపులను అరికట్టడానికి ఏర్పాటు చేయబడిన చట్టబద్ధమైన సంస్థ. ఇది మహిళలకు న్యాయం చేకూర్చడం, సంక్షేమం మరియు సాధికారత కోసం పనిచేస్తుంది.

## బెంగాల్ సీఎం సంచలన నిర్ణయం

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి కీలక నిర్ణయం తీసుకున్నారు. మన దేశ బోర్డర్‌లో రక్షణ కోసం బీఎస్ఎఫ్‌కు ల్యాండ్ బదిలీ చేసే దిశగా సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో దాదాపు 127 కిలోమీటర్ల మేర బీఎస్ఎఫ్ కోసం కేంద్ర హోంశాఖ ఫెన్సింగ్ వేయనుంది. రానున్న 45 రోజుల్లో బీఎస్ఎఫ్‌కు తగిన భూమిని అప్పగించనున్నట్టు సీఎం సువేందు తాజాగా ఓ ప్రకటనలో తెలిపారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం బీఎస్ఎఫ్ (దీూఖీ) కోసం సరిహద్దు భద్రతను బలోపేతం చేయడానికి భూమి కేటాయింపులు ప్రారంభించింది. తాజాగా సీఎం సువేందు అధికారి బంగ్లాదేశ్ సరిహద్దు వద్ద ఫెన్సింగ్ కోసం భూమి బదిలీకి ఆమోదం తెలిపారు. అయితే, కలకత్తా హైకోర్టు ఇప్పటివరకు కేటాయింపులు ఆలస్యం కావడంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా మందలించింది. కాగా, గతంలో మమతా బెనర్జీ ప్రభుత్వం బీఎస్ఎఫ్‌కు భూమి ఇవ్వడంలో నిర్లక్ష్యం చూపించారని ఆరోపణలు ఉన్నాయి.

# పొదుపు మంత్రం జపించిన ప్రధానిపై సీఎం రేవంత్ ధ్వజం

(మొదటి పేజీ తరువాయి)

ఏకపక్ష నిర్ణయాలు సరికాదు. దేశంలో సంక్షోభం తలెత్తే అంశాలపై రాహుల్‌గాంధీ ఆరు నెలల నుంచే చెబుతున్నా అంతా సవ్యంగా ఉందంటూ చెప్పుకొచ్చారు. కేంద్రానికి ఓ స్పష్టమైన విధానం లేదు. దశ, దిశ లేదు. అనుభవ రాహిత్యం, అహంకారంతో దేశాన్ని సంక్షోభంలోకి నెడుతున్నారు. గాలి తిని, గాల్లో బతకమని చెప్పి మోదీ వెళ్లిపోయారు. పశ్చిమాసియా యుద్ధంలో మనమేమీ ప్రత్యక్షంగా పాల్గొనడం లేదు..' అంటూ సీఎం విమర్శించారు. సోమవారం తన నివాసంలో ఆయన మీడియాతో సుదీర్ఘంగా చిట్‌చాట్ చేశారు.



**మావోయిస్టులను చంపడమే బీజేపీ ఎజెండా**

'బీజేపీ విధానాలను వ్యతిరేకించే వారిని ఖతం చేయడమే ఆ పార్టీ విధానం. ముస్లింలు, మావోయిస్టులు, కమ్యూనిస్టులు ఈ దేశ పౌరులు కారా? వారికి తమ సిద్ధాంతాలను చెప్పుకునే స్వేచ్ఛ లేదా? మావోయిస్టులను చంపడమే బీజేపీ ప్రభుత్వం ఎజెండాగా పెట్టుకుంది. మేము ప్రాణాలు తీయడానికి వ్యతిరేకం. మా సిద్ధాంతాన్ని వ్యతిరేకించిన వాళ్లను కూడా ఒప్పించి జనజీవన స్రవంతిలోకి తీసుకుని రావడానికి ప్రయత్నిస్తాం. మనుషుల ప్రాణాలకు మా ప్రభుత్వం విలువ ఇస్తుంది. దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన పార్టీ మాది. మనషులను చంపడం పరిష్కారం కాదు. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు అత్యధికంగా తెలంగాణలోనే లొంగిపోయారు. 818 మంది మావోయిస్టులు రాష్ట్రంలో సరెండర్ అయ్యారు. వందలాది ఆధునాతన ఆయుధాలను అప్పగించారు. అందుకోసం మేం ప్రత్యేక చొరవ తీసుకున్నాం.

**మేం బుల్లెట్ కాదు బ్యాలెట్ అన్నాం..**

లొంగిపోయిన వారికి రక్షణ, వైద్యం, ఆర్థికపరమైన సాయం ప్రభుత్వం అందిస్తుంది. మావోయిస్టుల విధానాలనే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోంది. భూ పంపణీ, ఉపాధి హామీ పథకాల అమలుతో వారి ఉద్యమాలు తగ్గాయి. గణపతి కూడా జనజీవన స్రవంతిలో కలవాలి. ప్రధానమంత్రి రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీసులను అభినందించకపోగా విమర్శించడం దురదృష్టకరం. బుల్లెట్ కాదు బ్యాలెట్ అని మేం అన్నాం. చివరకు మావోయిస్టులు మా లైన్‌కు వచ్చారు. ముస్లింలను వేరే చేసి చూపించడం మంచిది కాదు. కలిసి ఉండాలని ప్రధాని మాట్లాడాలి కానీ విడగొట్టాలని మాట్లాడం దురదృష్టకరం. బీజేపీ బ్రిటిష్ జనతా పార్టీ.. విభజించు, పాలించు అన్నదే వాళ్ల సిద్ధాంతం..' అని ముఖ్యమంత్రి ధ్వజమెత్తారు.

**నేను అడిగిన అంశాలకు మోదీ అంగీకరించారు..**

'ఆదివారం అభివృద్ధి కార్యక్రమాల సందర్భంగా నేను అడిగిన అంశాలకు ప్రధాని అంగీకరించారు. అందులో ఎలాంటి రాజకీయాలు లేవు. మన్మోహన్‌సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు గుజరాత్‌కు సాయం చేసిన విధంగానే తెలంగాణకు కూడా మీరు సహకరించాలని కోరా. అందుకు ప్రధాని స్పందిస్తూ.. 'నీవొక్కడివే చేస్తే అనుకున్న లక్ష్యాలను (3 ట్రిలియన్ ఎకానమీ) సాధించలేవు. నీ కలలు నిజం అవ్వాలంటే మాతో కలిసి వస్తే.. అది సాధ్యం అవుతుంది' అనే విధంగా అన్నారు. అయితే ఆయన మాటలను ఎవరికి తోచిన విధంగా వారు అర్థం చేసుకుంటున్నారు. నేను బీజేపీని ఓడించే ముఖ్యమంత్రి అయ్యా. నన్ను కాదు..రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకెళ్తానని మోదీ అన్నారు.

# భారత్ ఎవరికీ తలవంచదు

(మొదటి పేజీ తరువాయి)

గుజరాత్‌లోని ప్రభాస్ పాటన్‌లో అరేబియా సముద్రతీరంలో ఆధునిక సోమనాథ్ ఆలయాన్ని పునర్‌నిర్మించి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా చేపట్టిన అమృత్‌మహోత్సవ్ కార్యక్రమాల్లో ప్రధాని మోదీ సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సద్భావన మైదాన్‌లో నిర్వహించిన 'సోమనాథ్ పునర్‌వైభవానికి 75 ఏళ్లు'సభలో మోదీ ప్రసంగించారు. "1947లో భారత్ విదేశీపాలకుల నుంచి స్వాతంత్ర్యంపొందినప్పటికీ 1951లో సోమనాథ్‌లో ఆధునిక ఆలయంలో ప్రాణప్రతిష్ఠ జరిగిన క్షణంలోనే నిజమైన స్వేచ్ఛా స్ఫూర్తి దేశం నలుచెరుగులకూ వ్యాపించింది. సోమనాథ్‌లో జరుగుతున్న అమృత్ మహోత్సవం కేవలం ఒక స్మరణీయ కార్యక్రమం కాదు ఇది వచ్చే వెయ్యేళ్లపాటు మనకందించే స్ఫూర్తి సంబరం. మే 11 అనగానే కేవలం ఆధునిక సోమనాథ్ ఆలయ పునర్‌నిర్మాణం గుర్తుకురాదు నాటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ నాయకత్వంలో 1998లో భారత్ చేపట్టిన అణుపరీక్షలూ ఇదే తేదీన జరిగాయి. ఇదే రోజున మన శాస్త్రవేత్తలు దేశ అణుశక్తి సామర్థ్యాలు, సత్తాను యావత్ ప్రపంచానికి చాటిచెప్పారు. అణుపరీక్షల భూప్రకంపనలు ప్రపంచదేశాల్లో వణుకుపుట్టించాయి. కొన్ని దేశాల్లో ఆగ్రహజ్వాలలను రగిల్చాయి. అణుపరీక్షలు చేసే హక్కు భారత్‌కు ఎక్కడి నుంచి వచ్చింది? అంటూ పలు దేశాలు హూంకరించాయి. ఆర్థిక ఆంక్షల మాటున భారత్‌ను ఏకాకిని చేసే కుట్రలుచేశాయి. భారత్‌ను అణగదొక్కేందుకు ప్రపంచశక్తులు ఏకమయ్యాయి. కఠిన ఆంక్షలనూ ఇండియాపై మోపారు. ఇంతటి విపత్కర పరిస్థితుల్లో ఇంకేదైనా దేశమైతే కూలబడేదే. కానీ భారత్ విభిన్నం. అన్నింటినీ తట్టుకుని భారత్ సగర్వంగా నిలబడింది. అంతర్జాతీయ సమాజం నుంచి ఒత్తిళ్లున్నా 13న మరోసారి అణుపరీక్షలుచేసింది. మే 11న శాస్త్రవేత్తలు తమ ఆరంభకార్యాలను పూర్తిచేయగా 13న మరోరెండు అణుపరీక్షలుచేసి వాజ్‌పేయీ సారథ్యంలో బీజేపీ ప్రభుత్వ రాజకీయ సంకల్పాన్ని రుజువుచేశారు"అని మోదీ అన్నారు.

**మూలాలు మర్చిపోవద్దు**

"మూలాలను మర్చిపోయిన దేశం పటిష్టంగా ఉండలేదన్న సత్యాన్ని సోమనాథ్ మనకు ప్రబోధిస్తోంది. అద్భుత సోమనాథ్‌ను నాశనంచేసేందుకు చరిత్రలో పలుమార్లు విదేశీ పాలకులు, చొరబాటుదారులు ఎంతగానో ప్రయత్నించారు. పునర్‌నిర్మించినా మళ్లీ కూల్చేశారు. అయినాసరే ఆలయం పునర్‌నిర్మితమైంది. ఇది నిరంతరంగా కొనసాగింది. ఆలయాన్ని నాశనంచేసినట్లే దేశాన్ని సైతం కొన్ని శక్తులు బుజ్జగింపు రాజకీయాలతో భ్రష్టుపట్టించాయి. అలాంటి ఆలోచన ధోరణితోనే కొన్ని శక్తులు అయోధ్య రామమందిర నిర్మాణాన్ని అడ్డుకోవాలనిచూశాయి. జాతి ప్రతిష్ఠ, గుర్తింపునకు సంబంధించిన ఇలాంటి అంశాల్లోకి ఒక్కోసారి రాజకీయాలు చొరబడుతుంటాయి"అని అన్నారు.

**నెహ్రూ వద్దన్నా పటేల్ పట్టుబట్టారు**

"ఆలయ నిర్మాణంపై నెహ్రూ అభ్యంతరాలు వ్యక్తంచేశారు. అయినాసరే ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్, తొలి రాష్ట్రపతి డాక్టర్‌రాజేంద్ర ప్రసాద్ ఆధునిక సాంస్కృతిక సౌధం సోమనాథ్ పునర్‌నిర్మాణానికి పట్టుబట్టి సాధించారు. అయోధ్యలో భవ్యమందిర నిర్మాణానికి పూనుకున్నప్పుడూ ఇలాంటి శక్తులు అడ్డుతగిలాయి. అయినాసరే మనం అభివృద్ధి, వారసత్వ పరంపరను ముందుకు తీసుకెళ్లాల్సిందే. గతంలో ఇలాంటి సాంస్కృతిక కేంద్రాలను నిర్లక్ష్యంచేసిన ఫలితాలను నేటికీ అనుభవిస్తున్నాం. నేటి భారతంలో సాంస్కృతిక వారసత్వం, అభివృద్ధి అవిభాజ్యాలు. జంటగా పురోభివృద్ధి సాధించాల్సిందే"అని అన్నారు. ఈ సందర్భంగా మోదీ సోమనాథ్ ఆలయానికి సంబంధించిన స్మారక తపాళాబిళ్లను ఆవిష్కరించారు.

# తెలంగాణకు హెచ్చరిక..

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో రెండు రోజులుగా కాస్త చల్లబడిన వాతావరణం మళ్లీ వేడెక్కనుంది. మంగళవారం నుంచి ఉష్ణోగ్రతలు పెరగనున్నాయని, ముఖ్యంగా ఈ నెల 18 నుంచి 22 మధ్య కాలంలో ఎండలు గరిష్ఠ స్థాయికి చేరతాయని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. తూర్పు తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రత ఏకంగా 47 డిగ్రీల మార్కును తాకే ప్రమాదం ఉందని అంచనా వేస్తున్నారు. మిగతా ప్రాంతాల్లో 46 డిగ్రీలకు చేరువగా, హైదరాబాద్ నగరంలో సైతం 43 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉందని నిపుణులు తెలిపారు. రాబోయే రోజుల్లో పలు జిల్లాల్లో వడగాల్పుల తీవ్రత పెరగనుందని, ఈ ప్రభావం కనీసం పది రోజుల పాటు కొనసాగుతుందని పేర్కొన్నారు. రానున్న రెండు రోజుల్లో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సోమవారం కొన్ని జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురవచ్చని పేర్కొంది. ఆదివారం నిజామాబాద్ జిల్లా సాలూరలో అత్యధికంగా 43.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఇదిలా ఉండగా, మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో శనివారం అర్ధరాత్రి కురిసిన వడగండ్ల వాన అన్నదాతలను తీవ్రంగా నష్టపరిచింది. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం, మొక్కజొన్న రాశులు తడిసిముద్దయ్యాయి. తడిసిన పంటను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.




# ఢిల్లీలో గట్టిగా గళం వినిపించిన సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, పెండింగ్ నిధుల మంజూరు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు వెళ్లడం తెలిసిందే. ఇందులో భాగంగా సోమవారం ఆయన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో వేర్వేరుగా సమావేశమయ్యారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని, విభజన హామీలను నెరవేర్చాలని గట్టిగా విజ్ఞప్తి చేశారు. ముందుగా కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో భేటీ అయిన చంద్రబాబు... రాష్ట్రానికి కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రావలసిన నిధులతో పాటు, విభజన చట్టంలోని పెండింగ్ అంశాలను ప్రస్తావించారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రస్తుత కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు జరిపి, అవసరమైన సహకారం అందించాలని కోరారు. అనంతరం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ప్రధానంగా పోలవరం ప్రాజెక్టుపై దృష్టి సారించారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును పూర్తి చేయాలన్నదే తమ లక్ష్యమని, ఇందుకు కేంద్రం సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. తొలిదశలో 41.15 మీటర్ల మేర నీటిని నిల్వ చేసేందుకు అవసరమైన పనులు పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. తాను ఇప్పటికే ఐదుసార్లు ప్రాజెక్టును సందర్శించి పనుల పురోగతిని సమీక్షించానని, కొత్త డయాఫ్రామ్ వాల్ నిర్మాణం ఏప్రిల్ నాటికి పూర్తయిందని వివరించారు. ప్రాజెక్టు పనులకు అడ్డంకిగా ఉన్న 'స్టాప్ వర్క్ ఆర్డర్'ను శాశ్వతంగా ఉపసంహరించుకోవాలని కోరారు. అలాగే, సామర్థ్యం పెంచిన కుడి, ఎడమ కాలువలకు అయిన అదనపు ఖర్చును రీఎంబర్సు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇదే సమావేశంలో 'ప్రధాన మంత్రి కృషి సించాయీ యోజన'లోని 'హర్ ఖేత్ కో పానీ' పథకం కింద రాష్ట్రంలోని 297 నీటి వనరుల పునరుద్ధరణకు రూ.285 కోట్లు మంజూరు చేయాలని కోరారు. మరోవైపు, సుప్రీంకోర్టు తుది తీర్పు వచ్చే వరకు ఆలమట్టి డ్యామ్ ఎత్తును 524.256 మీటర్లకు పెంచే అంశంపై గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వొద్దని స్పష్టం చేశారు. ఈ నిర్ణయం ఏపీ ప్రయోజనాలకు నష్టం చేకూరుస్తుందని, కర్ణాటక చేపడుతున్న పనులను నిలిపివేసేలా ఆదేశించాలని కోరారు.

# బోధనా పద్ధతులపై గీతంలో శిక్షణ

## భౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు వృత్తి వికాస కార్యక్రమం • శిక్షణలో ఐఐటీ, ఐఐఎస్సీ, బార్క్ నిపుణులు

**పటాన్చెరు, మే 11,ప్రభాత సూర్య :** పటాన్చెరు మండలం లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని, భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'అధునాతన భావనలు, బోధనా పద్ధతులు, విద్యా సాధనాలు' అనే అంశంపై భౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు మూడు రోజుల రెసిడెన్షియల్ వృత్తి వికాస కార్యక్రమాన్ని (ఆర్పీడీపీ) జూన్ 1 నుంచి 3వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇండియన్ ఫిజిక్స్ అసోసియేట్ (ఐపీఏ) విశాఖ చాప్టర్ సహకారంతో, గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ భాగస్వామ్యంతో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. భావనాత్మక అవగాహనను ప్రయోగాత్మక అభ్యాసం, సమకాలీన బోధనా పద్ధతులతో అనుసంధానించడం ద్వారా పాఠశాల, యూజీ స్థాయిలో భౌతికశాస్త్ర విద్యను బలోపేతం చేయడానికి దీనిని రూపొందించారు. తరగతి గదులలో శాస్త్రీయ జిజ్ఞాస, చురుకైన అభ్యాసం, భావనా స్పష్టత, ప్రత్యక్ష ప్రయోగాలను ప్రోత్సహించే వినూత్న బోధనా పద్ధతుల కోసం పెరుగుతున్న అవసరాన్ని తీర్చడమే ఈ కార్యక్రమ లక్ష్యం. ప్రముఖ సంస్థల నుంచి విశిష్ట విద్యావేత్తలు, అధ్యాపకులు, పరిశోధకులను ఒకచోట చేర్చి, ఇందులో పాల్గొనే వారికి భౌతికశాస్త్రంలోని అధునాతన భావనలు, ఆధునిక విద్యా సాధనాలు, తక్కువ ఖర్చుతో కూడిన ప్రయోగాత్మక పద్ధతులు, అనుకరణలు, ఐసీటీ ఆధారిత బోధన, విద్యార్థి మూల్యాంకన వ్యూహాలపై ఈ కార్యక్రమంలో అవగాహన కల్పిస్తారు. గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కు చెందిన అధ్యాపక బృందం బోధనా పద్ధతులు, అభ్యాసన సిద్ధాంతాలపై ప్రత్యేక సెషన్లను కూడా నిర్వహించి, ఈ కార్యక్రమాన్ని లక్ష్యాన్ని మరింత సుసంపన్నం చేయనుంది. ఈ మూడు రోజుల కార్యక్రమంలో విద్యుదయస్కాంత సిద్ధాంతం, ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్, సూపర్ కండక్టివిటీ, అయస్కాంతత్వం, అణు వికిరణం, ప్రయోగాత్మక ప్రదర్శనలు, స్వయంగా తయారు చేసుకునే భౌతిక శాస్త్ర కిట్లు, తరగతి గది బోధనా పద్ధతులు, అభ్యసన మూల్యాంకన పద్ధతులు వంటి అంశాలు ఉంటాయి. ఈ శిక్షణా కార్యక్రమంలో గీతం సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ ఎస్.అనంత రామకృష్ణ; విశిష్ట విజిటింగ్ ఆచార్యుడు ప్రొఫెసర్ బి.వి.ఆర్. టాటా; ఐఐటీ మద్రాసు ఆచార్యుడు ప్రొఫెసర్ టి.ఎస్. నటరాజన్; బెంగళూరులోని ఐఐఎస్సీకి చెందిన ప్రొఫెసర్ విబోర్ సింగ్ వంటి నిపుణులు పాల్గొంటారు. అలాగే గీతం విశిష్ట ఆచార్యుడు ప్రొఫెసర్ జి.రవి కుమార్; బాబా అణు శక్తి సంస్థ పూర్వ శాస్త్రవేత్త ప్రొఫెసర్ జి.ఎ. రామారావు; మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం ఆచార్యులు ప్రొఫెసర్ వనజ, ముంబైలోని టాటా ప్రాథమిక పరిశోధనా సంస్థ, హోమీ భాభా విద్యా సంస్థకు చెందిన ప్రొఫెసర్ దీపాచారి తదితరులు పాల్గొని, సదస్యులకు తగిన మార్గదర్శనం చేయనున్నారు. ఈ కార్యక్రమం పాఠశాల స్థాయి భౌతిక శాస్త్రం, విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయుల కోసం ఉద్దేశించారు. భౌతికశాస్త్ర విద్యలో ఉత్తమ పద్ధతులు, వినూత్న విధానాలను పంచుకోవడానికి ఒక సహకార వేదికను సృష్టించడం దీని లక్ష్యం. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ జి.సాయిప్రీతి, డాక్టర్ టి.విశ్వం సమన్వయం చేస్తున్నారు. ఆసక్తి ఉన్నవారు తమ పేర్ల నమోదు, ఇతరత్రా వివరాల కోసం కార్యక్రమ సమ్వనకర్తలు షామాబీ (77802 74121) లేదా గోపీకృష్ణ (87120 18815) లను సంప్రదించవచ్చు.






# ప్రజావాణిలో 82 ఫిర్యాదులు......

**సైబరాబాద్ ప్రభాత సూర్య :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 82 ఫిర్యాదులు అందాయి. కమిషనర్ సృజన అన్ని విభాగాల అధికారులతో కలిసి ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టౌన్ ప్లానింగ్కు సంబంధించిన 55, ఇంజనీరింగ్ 14, పారిశుధ్యం 6, భూసేకరణ 2, అర్బన్ బయోడైవర్సిటీ 2, యాడ్వర్టైజ్మెంట్ 1, రెవెన్యూ 1, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ 1 ఫిర్యాదులు నమోదయ్యాయి. ప్రతి ఫిర్యాదుకు ప్రత్యేక ట్రాకింగ్ ఐడి కేటాయించినట్లు అధికారులు తెలిపారు. అందిన ఫిర్యాదులను ప్రాధాన్యత క్రమంలో తీసుకుని వివిధ శాఖల సమన్వయంతో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో నిరంతర ఫాలోఅప్ నిర్వహిస్తూ సమస్యల పరిష్కారంపై పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు.

## నిబంధనల ఉల్లంఘన పై చట్టపరమైన చర్యలు తీసుకోండి...

### పీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్...



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రధాన కూడలిలో, కాలనీలోని రోడ్డు, ఇల్లు గోడలు ఇలా ప్రభుత్వం, ప్రైవేట్ అనే తేడా లేకుండా విపరీతమైన రీతిలో ఇష్ట రీతిగా వెలిసిన ఫ్లెక్సీ, వాల్ పోస్టర్, వాల్ రైటింగ్ వంటి చట్ట నిబంధనలను ఉల్లంఘించిన అంశాలు పై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫ్లైఓవర్ లు, కాలనీ, పార్క్, కూడలిలా సుందరీకరణ పనులు చుట్టశుద్ధిగా కోట్ల రూపాయలు వెచ్చించి పనులు చేపట్టిందని అన్నారు. ఒక పక్క నిర్మిస్తుంటే మరో పక్క నుంచి పాడుచేస్తూ రావడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించి నిర్మూలన చర్యలు చేపట్టాలని కోరారు. జి.ఓ కాపీని జతచేస్తూ అవసరమైన చోట జరిమానాలు విధించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు కూడా ప్రభుత్వం చేసిన సుందరీకరణ పనులను కాపాడడంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అజామ్, నాగరాజు, ఎన్ ఎస్ యు ఐ,మౌళి పాల్గొన్నారు.

## మైనర్ బాలికను వేధించిన మంత్రి బండిసంజయ్ కుమారుడిపై
# కఠిన చర్యలు తీసుకోవాలి

### మిర్యాలగూడ బిఆర్ఎస్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు, పార్టీ ఖండన



**మిర్యాలగూడ మే 11:-( ప్రభాత సూర్య):** కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగిరద్ ఒక మైనర్ బాలికను గత మూడు నెలలుగా వేధిస్తున్నాడనే ఆరోపణలు వెలుగులోకి రావడం రాష్ట్ర ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, మిర్యాలగూడ బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. బాలిక తల్లిదండ్రులు స్వయంగా పిటిషన్ ఇచ్చే స్థాయికి పరిస్థితులు వెళ్లినా, ఇప్పటివరకు ప్రభుత్వం, పోలీసులు స్పందించకపోవడం దురదృష్టకరమని మండిపడ్డారు. సామాన్య ప్రజలపై అయితే వెంటనే కేసులు నమోదు చేసే ప్రభుత్వం, అధికార పార్టీలకు సంబంధించిన వ్యక్తుల విషయంలో మాత్రం ఎందుకు మౌనం పాటిస్తోందని ప్రశ్నించారు. మహిళల భద్రత, బాలికల రక్షణ గురించి గొప్పలు చెప్పుకునే బిజెపి నాయకులు, ఇప్పుడు తమ కుటుంబ సభ్యులపై వచ్చిన ఆరోపణలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక మైనర్ బాలికపై వేధింపుల ఆరోపణలు రావడం చాలా తీవ్ర విషయమని, దీనిపై వెంటనే బండి భగిరద్ పై పోక్సో కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అధికార అహంకారంతో ఎవరైనా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. మహిళలు, బాలికలపై దౌర్జన్యాలకు పాల్పడే వారికి రాజకీయ హోదాలు, కుటుంబ నేపథ్యాలు రక్షణ కవచంగా మారకూడదన్నారు. బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు పార్టీ పక్షాన పోరాటం కొనసాగిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## విద్యా వారోత్సవాల ప్రారంభం సందర్భంగా కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజులు కట్టడి చేయండి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ రాసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్



**ప్రభాత సూర్య( మే 11) మాడుగుల పల్లి ప్రతినిధి :** అడ్మిషన్ ప్రారంభం రోజే 60 శాతం ఫీజులు కట్టాలని కార్పొరేట్ పాఠశాలలు కాలేజీలు విద్యార్థులను మరియు వాళ్ళ తల్లిదండ్రులను వేధింపులకు గురి చేస్తున్నాయని వెంటనే వాటికి అడ్డుకట్ట వేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా వసూలు చేసే కార్పొరేట్ కాలేజీల గుర్తింపు రద్దు చేయాలని విద్యా వారోత్సవాల ప్రారంభం సందర్భంగా ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి లేఖ రాసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ ధనార్జనే ధ్యేయంగా కార్పొరేట్ విద్యాసంస్థలు పనిచేస్తున్నాయని ఇంటర్మీడియట్ గ్రూపులకే వేరు వేరు పేర్లు పెడుతూ స్టార్ గ్రూప్ అని 120 గ్రూప్, సూపర్ 60 అని,స్పార్క్ గ్రూప్ అని అడ్వాన్స్ గ్రూప్ అని వివిధ పేర్లతో మభ్యపెడుతు విద్యార్థులను వారి తల్లిదండ్రులను అయోమయానికి గురిచేస్తున్నాయని అన్నారు.

## పారిశుద్ధ కార్మికులపై తేనెటీగల దాడి



**ప్రభాత సూర్య నర్సాపూర్ మే 11:** పారిశుధ్య కార్మికులపై ఒక్కసారిగా తేనెటీగలు దాడి చేసిన సంఘటన మండల కేంద్రమైన హత్నూరలో సోమవారం చోటుచేసుకుంది. పారిశుద్ధ కార్మికులు వాటర్ ట్యాంకు వద్ద పైప్లైన్ లీకేజీ మరమ్మత్తులు చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా తేనెటీగలు పరిశుద్ధ కార్మికులపై దాడి చేశాయి. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన పరిశుద్ధ కార్మికులను సర్పంచ్ ఎల్లయ్యతో పాటు స్థానిక నాయకులు ప్రజలు వెంటనే పరిశుద్ధ కార్మికులను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స చేయించారు. ఈ విషయమై గ్రామపంచాయతీ కార్యదర్శి మజార్ కనీసం గ్రామపంచాయతీ కార్మికులను పట్టించకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## చెరువుగట్టు ఆలయ నూతన కమిటీ చైర్మన్‌గా వారాల రమేష్



**నల్గొండ ప్రభాత సూర్య :** చెర్వుగట్టు ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే వేముల వీరేశం నార్కెట్పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలోని ప్రముఖ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ఆలయానికి చేరుకుని శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ నూతన కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన శ్రీ వారాల రమేష్ మరియు డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ "చెర్వుగట్టుశ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయం ఎంతో పురాతనమైనది, మహిమాన్వితమైనది. నూతన కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేసి ఆలయ అభివృద్ధికి, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా పనిచేయాలి. ఆలయ అభివృద్ధికి నా సంపూర్ణ సహకారం ఉంటుంది" అని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఊశయ్య, చెర్వుగట్టు సర్పంచ్ నేతకాని కృష్ణయ్య దాసరి గూడెం సర్పంచి వెంకటరెడ్డి ఎల్లారెడ్డి గూడం, సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు , దేవాదాయ శాఖ అధికారులు, పూర్వ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓఆర్ఆర్‌పై 400 కిలోల గంజాయి పట్టివేత....

**గచ్చిబౌలి ప్రభాత సూర్య :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ హద్దులో ఓఆర్ఆర్ ముత్తంగి సమీపంలో సోట్ కూకట్‌పల్లి బృందం, పటాన్‌చెరు పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో అంతర్రాష్ట్ర గంజాయి ముఠాను పట్టుకుని 400 కిలోల డ్రై గంజాయి, ఒక డీసీఎం వాహనం, ఒక ఎర్టిగా కారు, ఆరు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువ సుమారు రూ.2 కోట్లుగా పోలీసులు తెలిపారు. మహారాష్ట్రకు చెందిన మహిళ రిసీవర్‌గా, ఒడిశాకు చెందిన వ్యక్తి సరఫరాదారుగా వ్యవహరిస్తుండగా, మధ్యవర్తులు మరియు డ్రైవర్ల సహకారంతో ఒడిశా రాష్ట్రంలోని మల్కాన్‌గిరి నుంచి మహారాష్ట్రకు గంజాయిని తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. ఖాళీ కూరగాయల ప్లాస్టిక్ ట్రేల కింద గంజాయిని దాచిపెట్టి డీసీఎంలో తరలిస్తుండగా, ఎస్కార్ట్ వాహనంగా ఎర్టిగా కారును ఉపయోగించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఏడుగురిని అదుపులోకి తీసుకుని, ఇద్దరు పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# పోక్సో కేసులో తక్షణ చర్యలు తీసుకోవాలి: ఆదర్శ్ రెడ్డి



**పటాన్చెరు, మే 11,ప్రభాత సూర్య :** పటాన్‌చెరు నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు వ్యవహారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనర్ బాలికపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఉన్నప్పటికీ కేసు నమోదై రెండు రోజులు గడిచినా నిందితుడిని అరెస్ట్ చేయకపోవడం దారుణమని విమర్శించారు. పోక్సో చట్టం ప్రకారం ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకుని న్యాయమూర్తి ముందు హాజరుపరచాల్సి ఉండగా, పోలీసులు కావాలనే ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు. బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు ఇచ్చేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లినప్పటికీ గంటల తరబడి వేచి ఉంచి కేవలం రసీదు ఇచ్చి పంపించడం పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ పదవిలో కొనసాగితే కేసు దర్యాప్తు నిష్పక్షపాతంగా జరిగే అవకాశం లేదని, వెంటనే రాజీనామా చేయాలని లేదా ప్రధాని పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబంపై ఒత్తిడి తీసుకువచ్చి కేసును వెనక్కి తీసుకోవాలని బెదిరింపులకు పాల్పడిన వారిని కూడా సహ నిందితులుగా చేర్చాలని కోరారు. బాధిత బాలికకు, ఆమె కుటుంబానికి తక్షణ రక్షణ కల్పించి న్యాయమూర్తి ముందు వాంగ్మూలం నమోదు చేయాలని అన్నారు. కేసులో నిందితుడికి సులభంగా బెయిల్ లభించే సెక్షన్లు కాకుండా కఠినమైన పోక్సో చట్టంలోని నిబంధనలు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.గతంలో ఇతర ఘటనలలో కఠిన చర్యలు కోరిన బండి సంజయ్, ఇప్పుడు తన కుమారుడి విషయంలో మాత్రం మౌనం పాటించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. బాధిత బాలికకు న్యాయం జరిగే వరకు బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తుందని ఆదర్శ్ రెడ్డి స్పష్టం చేశారు.

# కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రారంభమైన విద్యా వారోత్సవాలు




**మిర్యాలగూడ మే 11:-( ప్రభాత సూర్య) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక అనే 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మే 11 నుండి మే 17 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విద్యా సంస్థల్లో విద్యా వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి రోజు సోమవారం కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీ భీమార్జునరెడ్డి కళాశాల అడ్మిషన్స్ ప్రచారానికి సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ విద్యా సంవత్సరంలో కళాశాలలో విద్యార్థులను చేర్పించడానికి చేసే అడ్మిషన్ ప్రచారంలో కళాశాల సిబ్బంది కళాశాల ఘనతను చాటుతూ పట్టణంలో, పల్లెల్లో కళాశాల పోస్టర్లను ప్రదర్శిస్తూ అడ్మిషన్లు పెంచే విధంగా కృషి చేయాలని ఆయన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి సూచించారు. కళాశాల మీద ఉన్న అభిమానంతో కళాశాల పూర్వ విద్యార్థి, కళాశాల ఉద్యోగి అయిన నంద్యాల శేఖర్ రెడ్డి కళాశాలకు సంబంధించిన గోడపత్రికను డొనేట్ చేయడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యా వారోత్సవాలకు కళాశాల సిబ్బంది తప్పనిసరిగా హాజరై ఈ వారం రోజుల పాటు నిర్వహించవలిసిన రోజు వారీ కార్యక్రమాలను అత్యంత శ్రద్ధతో నిర్వహించాలని, కళాశాలలో చేరికలను పెంచడానికి గ్రామాలలో సర్పంచ్, ప్రజాప్రతినిధుల సహాయసహకారాలను, పూర్వ విద్యార్థుల సేవలను ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ పి.నాగరాజు, ఎన్సిసి సిటిఓ డాక్టర్ గుమ్మడి నరేష్, డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ పి. రవీందర్, డాక్టర్ ఆర్.స్వప్న, నాగరేఖారాణి, సీనియర్ అధ్యాపకులు టి.వెంకటరమణ, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఆర్డీఓకు 17 దరఖాస్తులు

**మిర్యాలగూడ మే 11:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ స్థాయి ప్రజావాణి సోమవారం డివిజన్ కాన్ఫరెన్స్ హాలులో ఆర్డిఓ ఎస్.రమణారెడ్డి నిర్వహించగా సుమారు 17 మంది ఫిర్యాదులు వచ్చాయి. డివిజన్ పరిధిలో వివిధ సమస్యలను సత్వర పరిష్కార మార్గం చూపేందుకుగాను గతవారం నుంచి డివిజన్ స్థాయి పరిధిలో చేపట్టిన ప్రజావాణిలో భాగంగా ఆర్డిఓ రమణారెడ్డికి 17 దరఖాస్తులు అందజేశారు. వచ్చిన దరఖాస్తులలో అత్యధికంగా మిర్యాలగూడ తహసిల్దార్ కార్యాలయం సంబంధించిన రెవెన్యూ పరిధిలోని 12 దరఖాస్తులు రాగా, తహసిల్దార్ దామరచర్ల, త్రిపురారం మండలానికి ఒక్కొక్కటి చొప్పున దరఖాస్తు వచ్చాయి. తహసిల్దార్ పెద్దవూర మండలం సంబంధించిన రెండు దరఖాస్తు లాగా, అడవిదేవులపల్లి మండలం నుంచి వ్యవసాయ శాఖ సమస్యపై ఆర్డిఓ రమణారెడ్డికు వినతులు బాధితులు అందజేయగా అసిస్టెంట్ డైరెక్టర్ ఋష్యేంద్రమణికి పంపించారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# బండి భగీరథ పై తక్షణమే పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్ చేయాలి





**నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి**

**ప్రభాత సూర్య నర్సాపూర్ మే11:** కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ పై తక్షణమే పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్ చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కోమటి కుంట సుందరీకరణ పనులకు సోమవారం ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం ఆమె మీడియా తో మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని మహిళలపై హత్యాచారాలు అఘాయి త్యాలు జరుగుతుంటె హోమ్ శాఖ కూడా సీఎం వద్దే ఉన్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు.కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ మైనర్ బాలికను హత్యాచారం చేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు.రాష్ట్రంలో ఉన్న ముక్య మంత్రి హోమ్ శాఖ కూడా తన వద్దే ఉన్నప్పటికీ ఏమాత్రం స్పందించకపోవడం విచారకరమన్నారు. ఒక మైనర్ బాలిక పై హత్యాచారం జరిగిందని తెలిసినా కూడా అతని పై పోక్సో కేసు నమోదు చేసి ఎందుకు అరెస్టు చేయలేదని ఆమె ప్రశ్నించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ లో కూర్చొని అన్ని శాఖలపై రివ్యూ నిర్వహించే రేవంత్ రెడ్డి ఆయన శాఖ అయిన హోమ్ శాఖ పై ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆమె విమర్శించారు.అమ్మాయి తరపు బంధువులు పోలీసుస్టేషన్ లో పిర్యాదు చేయడానికి వెళితే రాత్రి రెండు గంటల వరకు కూడా పిర్యాదు తీసుకొని హెక్నాలెజ్మెంట్ ఇవ్వమని అడుగుతే ఇవ్వలేదన్నారు. ఈ రోజు కేసు నమోదు చేసి హెక్నాలేజీ మెంట్ ఇవ్వకపోతే కమిషనర్ ఆఫీస్ ముందు ఆత్మ హత్య చేసుకుంటామని పిర్యాదు దారులు హెచ్చరించారు.దీంతో వెంటనే కేసు నమోదు చేసి హెక్నాలేజీ మెంట్ ఇచ్చారని తెలిపారు.బాధితులు ఆత్మ హత్య చేసుకుంటా మంటేనే పోలీసులు పిర్యాదు తీసుకుంటారా లేదంటే తీసుకోరా అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా పోలీస్ శాఖ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై ,హత్యాచారలపై బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కోరారు.

# భూగర్భ జలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది: ఎమ్మెల్యే బి ఎల్ ఆర్





**మిర్యాలగూడ మే 11:-( ప్రభాత సూర్య):** జలపొదుపును పాటించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. నల్లగొండ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జల సంచాయ్ -జన్ భాగీదారి (జెఎస్జెబి) ప్రచార వాహనాన్ని ఎమ్మెల్యే బిఎల్ఆర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డిఆర్డిఓ)వై.శేఖర్ రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ చిలుకూరు సుధా బాలకృష్ణ సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు, పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో రోజురోజుకీ భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయన్నారు. భూగర్భ జలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీదున్నదన్నారు. సహజ వనరులైన నీరు, భూమి, గాలిని కాపాడుకొని రాబోయే తరాలకి మంచి నీటిని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు. పథకంలో ఉన్న అన్ని రకాల పనులను ఉపయోగించు కోవాలన్నారు. డిఆర్డిఓ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ జెఎస్జెబి కార్యక్రమంలో గత సంవత్సరం లో మన జిల్లా జాతీయస్థాయిలో అవార్డు సాధించడం జరిగింది. ఇట్టి అవార్డును గౌరవనీయులైన భారత రాష్ట్రపతి చేత కలెక్టర్ అందుకోవడం జరిగిందన్నారు ఈ సంవత్సరం కూడా మనం జాతీయస్థాయిలో అవార్డు పొందాలన్నారు. కార్యక్రమానికి సంబంధించి కేటగిరి 1 కింద మ్యాజిక్ సోక్ పిట్స్, కమ్యూనిటీ సోక్ పిట్స్, బోర్ వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్స్, రూఫ్ టాప్ స్ట్రక్చర్స్, పాత బావులలో పూడికతీత, కేటగిరి 2 కింద సమతల కందకాలుసీసీటీ, ఖండిత కందకాలు(ఎస్జిటీ),బ్ల్యూఎటీ మట్టి కట్టలు, లూజ్ బౌలర్ స్ట్రక్చర్స్ ఆర్ఎఫ్టి, చెక్ డ్యాములు పూడికతీత నిర్మాణం, చెక్ డాంల పూడికతీత, నిర్మాణం, ఊట కుంట, ఫారం పాంట్స్, చాపల కుంట, చెరువులో పూడికతీత ఇలాంటి పనులను ఉపయోగించుకొని, నిర్మించుకొని గ్రామీణ ప్రాంతాలలో భూగర్భ జలాలను పెంపొందించి రాబోయే తరాలకు మంచి నీటిని పంటలు పండడానికి అవసరమైన నీటిని పెంపొందించాలని కోరారు. సాంస్కృతిక సారథి నల్గొండ జిల్లా మల్లికా, శ్రీనివాస్ బృందం ద్వారా మిర్యాలగూడ సాగర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో ప్రచార రథం తో పాటు కళాకారుల బృందం చే నీటి సంరక్షణ పనులపై పాటలు పాడుతూ ప్రజల కు అవగాహన కల్పించడం జరుగుతుందని ఉపాధి హామీ పథకం క్లస్టర్ ఎపిడి ఎన్.బాలకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓలు ఎం.శేషగిరిశర్మ మోహిసాన్ అలీ, డిపిఎం శ్రీనివాస్ఎపిఓలు సూరానాయక్ ఎన్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ శ్యామల, ఇసిలు ఎం.కళావతి, బాలు, భాగ్యలక్ష్మి ప్లాంటేషన్ సూపర్వైజర్, నర్సింహాచారి, ఎపిఎంలు కృష్ణమూర్తి, దిలీప్, ఈజీఎస్, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

# తిమ్మారెడ్డిగూడెంలో పలు ఇందిరమ్మ ఇళ్ళు, రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్





మిర్యాలగూడ , మే 11:- (ప్రభాత సూర్య): వేములపల్లి మండలం తిమ్మారెడ్డిగూడెం నుంచి ముల్కపట్నం గ్రామం వరకు నూతనంగా ఏర్పాటు చేస్తున్న రోడ్డు ఫార్మేషన్ పనులను, ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధిదారుల పలు నూతన ఇందిరమ్మ ఇళ్ళు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సోమవారం ప్రారంభించి లబ్ధిదారుల కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ మన రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ఆత్మగౌరవం కోసం పని చేస్తోందన్నారు. గత పదేళ్లుగా ఇల్లు లేక ఇబ్బందులు పడ్డ నిరుపేదలకు ఈ రోజు శాశ్వత నివాసం లభించిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వం ప్రతి లబ్ధిదారుడికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తూ వారి సొంతింటి కలను సాకారం చేస్తోందన్నారు. పార్టీలు, కులాలకు అతీతంగా కేవలం అర్హతనే ప్రాతిపదికగా తీసుకుని ఇళ్లను మంజూరు చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో 3500 ఇళ్లను మంజూరు చేశామని ఇంకా మిగిలిన అర్హులైన వారికి కూడా త్వరలోనే ఇళ్లను అందిస్తామన్నారు. త్వరలో పట్టణంలో 2500 నూతన ఇళ్ళు అందిస్తామన్నారు. ప్రతి ఒక్కరికీ గూడు, నీడ కల్పించడమే



ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు.. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్స్, మండల నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వం ప్రతి లబ్ధిదారుడికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తూ వారి సొంతింటి కలను సాకారం చేస్తోందన్నారు. పార్టీలు, కులాలకతీతంగా కేవలం అర్హతనే ప్రాతిపదికగా తీసుకుని ఇళ్లను మంజూరు చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో 3500 ఇళ్లను మంజూరు చేశాము, ఇంకా మిగిలిన అర్హులైన వారికి కూడా త్వరలోనే ఇళ్లు అందిస్తామన్నారు. త్వరలో పట్టణంలో 2500 నూతన ఇళ్ళు అందిస్తామన్నారు. ప్రతి ఒక్కరికీ గూడు, నీడ కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్స్, మండల నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈ నెల 15న దేశవ్యాప్తంగా
# నిర్వహిస్తున్న గ్రామీణ సమ్మెకు సహకరించండి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం



**భువనగిరి, మే 11(ప్రభాత సూర్య ):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విబి - జి రాంజీ చట్టాన్ని రద్దుచేసి పాత చట్టాన్ని కొనసాగించాలని, ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మే 15న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామీణ సమ్మె (బంద్) కార్యక్రమానికి సహకరించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో "సమ్మె" నోటీసును సంఘం జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి బొల్లు యాదగిరి, కొండమడుగు నర్సింహ, జిల్లా ఉపాధ్యక్షులు, చీమల కొండూరు సర్పంచ్ పల్లెర్ల అంజయ్య లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ సంపదలో కీలక పాత్ర పోషిస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్న ఉపాధి హామీ కార్మికులు మోడీ తీసుకొచ్చిన జిరాంజి చట్టం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. కొత్త కొత్త జీవోలతో గత చట్టంలో ఉన్న అనేక హక్కులను కూడా తొలగించారని అన్నారు. ఉపాధి కార్మికుల సమస్యలు అన్ని ఇన్ని కావని పనికి పోతే ఎంత కూలి వస్తుందో కూడా తెలియని పరిస్థితిలో ఉన్నారని, చేసిన పనికి ఎప్పుడు డబ్బులు వస్తాయో కూడా తెలియక తమ కుటుంబాల పోషణ భారంగా మారిందని అన్నారు. ఇప్పటికైనా ఉపాధి హామీలో పనిచేస్తున్న కార్మికులతో పాటు సిబ్బందికి సంబంధించిన పెండింగ్ వేతనాలు చెల్లించాలని, ఉపాధి హామీలో పనిచేస్తున్న కార్మికులకు సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి రోజు కూలీ 800 ఇవ్వాలని, రోజుకు రెండుసార్లు ఫోటోలు తీసి ఈ- కేవైసీ విధానాన్ని రద్దుచేయాలని, పని ప్రదేశంలో తాగడానికి మంచి నీళ్లు, నీడ కోసము టెంటు, మెడికల్ కిట్టు లాంటి సౌకర్యాలు కల్పించాలని, విబి - జి రాంజీ చట్టాన్ని రద్దుచేసి , పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యం అందించాలని, కార్మికులందరికి బీమా సౌకర్యం కల్పించాలని, కూలీలకు పారా, తట్ట, గడ్డపార, గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వము 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వము 40 శాతం నిధులు ఇవ్వాలని తెచ్చిన జీవోలు రద్దుచేసి కేంద్ర ప్రభుత్వమే 90% నిధులు కేటాయించాలని, పట్టణాల్లో కూడా ఉపాధి హామీ పనులను కల్పించి పేదలకు ఉపాధి కల్పించాలనే డిమాండ్స్ సాధన కోసం ఈ నెల 15న నిర్వహిస్తున్న గ్రామీణ సమ్మెలో ఉపాధి హామీ కార్మికులు లక్షలాదిగా పని బంద్ చేసి పాల్గొనాలని వారు కోరారు.

## సంస్థాన్ లో ఘనంగా ఎస్ఎస్సి 2000-2001
# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన వేడుకలు







**రజతోత్సవ వేడుకల్లో ఆనందోత్సవాల మధ్య పాల్గొన్న పూర్వ విద్యార్థులు**

**కార్యక్రమంలో పాల్గొన్న ఆనాటి ఉపాధ్యాయులు,**


**సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**

**సంస్థాన్ నారాయణపురం, మే 11(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పదవ తరగతి 2000-2001 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుండి పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమం ఆనాటి జ్ఞాపకాలతో మొదలై నేటి జ్ఞాపకాలతో ముగిసింది. విద్యార్థులు తాము పదవ తరగతిలో ఎలా ఉండేవారము అని ఉపాధ్యాయుల ముందు గుర్తు చేసుకుంటూ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మిత్రులందరు కలిసేందుకు కృషి చేసిన రజితోత్సవ వేడుకల ఆర్గనైజింగ్ కమిటీని స్నేహితులు అందరు అభినందించారు. అనంతరం అందరూ డాన్సులు చేసి వారి ఆనందాన్ని అందరితో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఎస్ఎస్సి 2000-2001 బ్యాచ్ పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బండి సంజయ్ కుమారుడు భగీరథను, బిజెపి నాయకుడు సంఘపను అరెస్టు చేసి అమ్మాయికి తగిన న్యాయం చేయాలి

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ ..బిఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి**



**రాజపేట, మే 11(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో పత్రికా సమావేశం మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. పత్రికా సమావేశంలో మండల మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని వి6 మాజీ రిపోర్టర్ ప్రస్తుత బీజేపీ నాయకులు సంఘపను కుడా అరెస్టు చేసి అమ్మాయికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగినది. బండి సంజయ్ రోజు ధర్మం న్యాయం కోసం గొంతు చించుకొని మాట్లాడుతారు కదా బాలిక విషయంలో మీ ధర్మం ఎటు పోయింది మీరు ధర్మం వైపు నిలబడతారా లేక అధర్మం వైపు నిలబడతారా అనీ దేశ ప్రజలందరూ వేచి చూస్తున్నారు. దేశంలో మహిళలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత నీపై లేదా. ఈ వ్యవహారంపై రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నోరు మెదపకపోవడంపై ఆశ్చర్యం వేస్తా ఉంది. తెల్లారి లేస్తే కేసీఆర్ ఫ్యామిలీ గురించి మాట్లాడే కాంగ్రెస్ నాయకులారా బండి సంజయ్ కుమారుడు చేసిన ఈ బాగోతం మీ కంటికి కనిపిస్తలేదా మీరు ఎందుకు మాట్లాడలేకపోతున్నారు. వెంబడే బండి సంజయ్ మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని రాజపేట మండలం నుంచి టిఆర్ఎస్ నాయకులుగా మేము డిమాండ్ చేస్తా ఉన్నాం. ఈ కార్యక్రమంలో జలపాల సాధకులు జస్వంత్, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, బెడిద వీరేశం మర్ల నాగరాజ బొంగోని ఉప్పలయ్య గౌడ్ దగ్గుల విష్ణు అంకతి నరసయ్య గంధమల సురేష్ తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ నేతల కుటుంబాలకు ఒక చట్టం..
## సామాన్య ప్రజలకు మరో చట్టమా?

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సుర్వి యాదయ్య గౌడ్**




**సంస్థాన్ నారాయణపురం, మే 11(ప్రభాత సూర్య):** మోడీ, రేవంత్ రెడ్డి మౌనం వెనుక అసలు ఒప్పందం ఏమిటి? కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడి పై పోక్సో కేసు నమోదు అయినప్పటికీ ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవడం రేవంత్ బండి ల మధ్య ఉన్న చీకటి స్నేహానికి నిదర్శనమని అనిపిస్తుంది. "బేటీ బచావో, బేటీ పడావో" అంటూ దేశానికి నీతులు చెప్పే ప్రధాని నరేంద్రమోడీ ఇప్పుడు తన పార్టీ కీలక నేత కుటుంబానికి సంబంధించిన తీవ్రమైన కేసులో ఎందుకు మౌనం వహిస్తున్నారో దేశ ప్రజలకు సమాధానం చెప్పాలి. పోక్సో చట్టం కింద కేసు నమోదై 48 గంటలు దాటినా నిందితుడిని అరెస్ట్ చేయకపోవడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయన్నది నిజం కాదా? సామాన్యులు ఇదే నేరం చేస్తే పోలీసులు ఇదే విధంగా వ్యవహరించేవారా? బీజేపీ నాయకుల పిల్లలకు ప్రత్యేక రక్షణ, సామాన్య ప్రజలకు కఠిన చట్టాలా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇక రాష్ట్ర ముఖ్యమంత్రి, బండి సంజయ్ ఆప్త మిత్రుడు రేవంత్ రెడ్డి ఈ ఘటనపై నోరు మెదపకపోవడం మరింత అనుమానాలకు తావిస్తోంది. తెలంగాణలో మహిళల భద్రతపై గొప్పలు చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు బీజేపీ సమాధానం చెప్పాలి.

## ఎంజీఎన్ఆర్ఇజిఎస్ నిధులతో రహదారి పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్



**సంస్థాన్ నారాయణపురం, మే 11(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల అల్లందేవిచెరువు గ్రామంలో ఎంజీఎన్ఆర్ఇజిఎస్ ఉపాధి హామీ పథకం కింద అంతటి వారి దొడ్ల నుండి గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. గ్రామ రైతులకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయం కల్పించేందుకు ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుందని సర్పంచ్ గారు తెలిపారు. వర్షాకాలంలో గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ పనులను చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రతి వాడకు మౌలిక వసతులు అందించేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టీఏ మల్లయ్య, ఉపసర్పంచ్ ముఖ్యర్ల కవిత స్వామి యాదవ్, వార్డు సభ్యులు వంటల సువర్ణ గణేష్ యాదవ్, అంతటి శివశంకర్ గౌడ్, సిబ్బంది అంతటి నాగరాజు, ఏర్పుల నగేష్, గ్రామ ప్రజలు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో పనులను సత్వరం పూర్తి చేయాలి: ఎమ్మెల్యే బి ఎల్ ఆర్




**మిర్యాలగూడ మే 11:- (ప్రభాత సూర్య):** డబల్ బెడ్ రూం ఇళ్లు ప్రారంభానికి సత్వర పనులు పూర్తి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. సోమవారం రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఇందిరమ్మ ఇళ్ళు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ అధికారులతో మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణానికి సంబంధించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్ళల్లో మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని సూచించారు. లబ్దిదారులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. అతి త్వరలో గృహ నిర్మాణ, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధి దారులకు పంపిణీ చేస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మంజూరు అయిన 3500 ఇందిరమ్మ ఇళ్ళన్ని నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా లబ్దిదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా బిల్లులు త్వరగా విడుదల అయ్యేలా అధికారులు పనిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అయ్యి ఇప్పటివరకు కట్టుబడి ప్రారంభించని ఇళ్ళను క్యాన్సిల్ చేసి ఇళ్ళు లేని పేద కుటుంబాలను గుర్తించి వారికి మంజూరు చేయాలని సూచించారు.. సమావేశంలో ఆర్డిఓ , తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పంచాయతీ రాజ్ అధికారులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక వేత్తలకు వత్తాసు పలుకుతున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోండి

### కలెక్టర్ కు మొర పెట్టుకున్న బాధితుడు

**ప్రభాత సూర్య నర్సాపూర్ మే11:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం గుండ్ల మాచునూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కోవలేంట్ రసాయనిక పరిశ్రమ తన భూమిని కబ్జా చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ,కొన్ని సంవత్సరాలుగా రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయిందని గుండ్ల మాచునూర్ గ్రామానికి చెందిన మొగులయ్య సోమనవరం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ తో మొర పెట్టుకున్నారు. తను ఒక నిరుపేద దళిత కుటుంబానికి చెందిన వాడిని తన భూమి సర్వే నంబర్ 374/ఆ 1రక్బ 009 గుంటల భూమిని అదే గ్రామానికి చెందిన గుండ్ల యాదమ్మ తండ్రి బుచ్చాగౌడ్ అనే మహిళ వద్ద మార్కెట్ ధరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. అయితే ఆందోలు జోగిపేట రిజిస్టర్ కార్యాలయంలో 3804/2018 న కొనుగోలు చేశానని పేర్కొన్నారు. అదే సర్వేలా నంబర్ భూమిని కొనుగోలు చేసిన కోవలేంట్ రసాయనిక పరిశ్రమ యాజమాన్యం తన భూమిని కూడా దౌర్జన్యంగా కబ్జా చేసి ప్రహరీ గోడ నిర్మాణం చేశారని ఆయన తెలిపారు. ఇదే విషయమై గత కొన్ని సంవత్సరాలుగా హత్నూర తహసిల్దార్, ఆర్డీఓ కార్యాలయం, జిల్లా కలెక్టర్ గార్లకు ఎన్ని సార్లు





మొర పెట్టుకున్న ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని సదరు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు భూ భారతి పట్టా పాసు పుస్తకం ఉన్నప్పటికీ కోవలేంట్ రసాయనిక పరిశ్రమ యాజమాన్యం తో రెవెన్యూ అధికారులు కుమ్మక్కై తనకు అన్యాయం చేస్తున్నారని మొగులయ్య తన బాధను వెళ్లబోసుకున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి తన భూమిని తనకు ఇప్పించాలని కలెక్టర్ గ్రీవెన్స్ లో వేడుకున్నారు.



## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని తాహసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన బీసీ సంఘం మండల అధ్యక్షుడు చెరుకు శ్రీరామ్ గౌడ్

**మర్రిగూడ మే 11 ప్రభాత సూర్య:** మర్రిగూడ మండల కేంద్రంలో ఐకెపి సెంటర్లు ధాన్యాన్ని వేగవంతం చేయాలని మర్రిగూడ తాహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులకు వినతి పత్రం ఇచ్చారు బీసీ సంఘం మండల అధ్యక్షుడు చెరుకు శ్రీరామ్ గౌడ్ మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకి ధాన్యం తీసుకొచ్చి నెల రోజులు అవుతున్న నేటికీ కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆందోళనలో ఉన్నారని తెలిపారు అకాల వర్షాలు కురిసి ధాన్యం తడుస్తుండడంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు ఇకనైనా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్యార గోపాల్ మోదుగు రాజు సంతోష్ సిరివేరు చిన్న రాములు గుణగంటి వెంకటయ్య రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వేసవి సెలవులలో శిక్షణతో సద్వినియోగం చేసుకోవాలి







**మిర్యాలగూడ మే 11:-( ప్రభాత సూర్య):** విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొని వివిధ అంశాలలో ఆటలు కంప్యూటర్ సైన్స్ ప్రయోగాలు యోగ విషయాల్లో శిక్షణ పొంది భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి అధ్యక్షతన వేసవి శిక్షణ శిబిరాన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. మండల విద్యాధికారి ధర్మనాయక్ మాట్లాడుతూ వేసవి శిబిరాలను విద్యార్థులు ఉపయోగించుకొని అన్ని రంగాలలో సర్వతోముఖాభివృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుధా బాలకృష్ణ 34 వ వార్డ్ కౌన్సిలర్లు స్వప్న సోమ సుందర్, కొమ్ము శ్రీనివాస్, ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, కొర్ర కృష్ణ కాంత్, గాంధీ పార్క్ ప్రధానోపాధ్యాయులు కురువ, రాంరెడ్డి, మధు, సైదిరెడ్డి, లక్ష్మా, నాగరాణి, మాధవి, జ్యోతి దస్తగిరి పాల్గొన్నారు.

## విదేశీ పర్యటన చేసిన దయాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన పరికపల్లి శీను



**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** విదేశాల పర్యటన విజయవంతంగా ముగించుకొని ఉమ్మడి ఖమ్మం జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖల మంత్రిపొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గక్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ రావు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వంగపల్లి అంజయ్య స్వామి



**ఆలేరు మే 11 ప్రభాత సూర్య..** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కాచారం శ్రీ వాసవి రేణుక బసవలింగేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి సిద్దిపేటలో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులు సాద్విక్ పావని, దంపతులను ఆశీర్వదించి, నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారి అనుగ్రహం కలకాలం ఉండాలని కోరుకుంటూ శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి లడ్డు ప్రసాదం అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ ఆర్యవైశ్య పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి సముద్రాల రవిగుప్త, భవాని భూమయ్య సిద్ధవ బిక్షపతి రాధా రుక్మయ్య, నూతన వధూవరులు సాధ్విక్ పావని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ముగ్గురు కూతుర్లకు తండ్రి దూరం..

### మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక చేయూత

**యరగండ్లపల్లి గ్రామానికి చెందిన పంగ కృష్ణయ్య w అలివేలు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్థిక సహాయం అందించి అండగా నిలిచారు....**









**మర్రిగూడ మే 11 ప్రభాత సూర్య:** మర్రిగూడ మండలం యరగశీడ్లపల్లి గ్రామానికి చెందిన పంగ కృష్ణయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక సాయం అందించి అశీడగ నిలిచారు.... ఇటీవల ఆయన ఆరోగ్యంతో మోకాలు శస్త్ర చికిత్స చేయించుకొని మోకాలును తీయించుక ోవడం జరిగింది.... ఆ కుటుంబంలో విషాద మరువకముందే....ఆహ్ కుటుం బంలో మరో విషాదం చోటుచేసుకుంది. కుటుంబ పోషణ బాధ్యతలు నిర్వహిస్తున్న భర్త అనారోగ్యంతో గుండెపోటుతో మృతి చెందడంతో కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది. మృతుడికి భార్యతో పాటు ముగ్గురు కూతుర్లు ఉండటంతో వారి భవిష్యత్తుపై ఆందోళన నెలకొంది..... మృతుడి కుటుంబం ఆర్థికంగా లేకపోవడంతో ఆ కుటుంబా నికి మానవతల దృక్పథంతో ఆర్థిక సాయం చేసి అండగా నిలవాలని గ్రామస్తులు కోరారు...మండలంలోని యరగశీడ్లపల్లి లో గుండెపోటుతో మృతిచెందిన పంగ కృష్ణయ్య కుటుంబాన్ని మర్రిగూడ మండలం అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ , పులిమామిడి నర్సింహా రెడ్డి స్థానిక నాయకులతో కలిసీ పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మృతిపై విచారం వ్యక్తం చేశారు..... వారి పార్థివ దేహానికి ,నివాళులర్పించి, ప్రగాఢ సంతాపం తెలియజేశారు.... వారి వెంట గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నట్లు తెలిపారు......ఈ విషాద ఘటన తెలుసుకున్న గ్రామస్తులు మానవత్వాన్ని చాటుతూ ముందుకు వచ్చారు. గ్రామ పెద్దలు, యువకులు, మిత్రులు, దాతలు, రామదాసు శ్రీనివాస్,పులిమామిడి నరసింహారెడ్డి, జమ్ముల వెంకటేష్,ఏదు దొడ్ల కృష్ణారెడ్డి, నిమ్మరాసు రమేష్, వల్లంల (దేవుని మణి,) వళ్ళంల వెంకటయ్య, వళ్ళంల శ్రీశైలం(బుల్లెట్ ), సిల్వ్ ర్ యాదయ్య,నక్కరగోని స్వామి, తోడేటి వెంకటేష్,బచ్చనగోని లింగం,వళ్ళంల మల్లేష్, వళ్ళంల మోహన్,తోడేటి పెద్ద అల్లూరు, దండేటికారు నాగార్జున, రామిని సంతోష్, వళ్ళంల దశరథ,తోడేటి పెద్ద కొండయ్య, బొమ్మిడి దర్శన్, వళ్ళంల గాంధీ, (శ్రీనివాస్ ),వళ్ళంల శంకర్, s%లక్ష్మయ్య, వళ్ళంల గణేష్ ం%యాదయ్య,కలిసి మృతుడి కుటుంబానికి...90,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.... కుటుంబానికి ధైర్యం చెప్పి, భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని హామీ ఇచ్చారు....గ్రామస్తుల సహకారంతో సేకరించిన నగదును మృతుడి భార్యకు అందజేసి, చిన్నారుల చదువులకు సహాయం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ "కష్టకాలంలో ఒకరికి ఒకరం అండగా ఉండటం మన బాధ్యత" అని పేర్కొన్నారు....ఈ ఘటన గ్రామంలో విషాదాన్ని నింపగా, గ్రామస్తుల సహకారం మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది.. సాయం అందించిన గ్రామస్తులకు, మృతుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు........

## ఎస్ఎస్‌సీ ఫలితాల్లో మెరిసిన గుండమల్ల అక్షితకు రాష్ట్ర స్థాయి అభినందనలు





**సంస్థాన్ నారాయణపురం,మే 11(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల టాపర్‌గా నిలిచిన ప్రభుత్వ జిల్లా పరిషత్ (బాలికల) ఉన్నత పాఠశాల విద్యార్థిని గుండమల్ల అక్షిత.569 మార్కులతో ప్రతిభ కనబర్చినది హైదరాబాదు,రవీంద్రభారతిలో బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ (బీసీటీఏ) తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు కే. కృష్ణుడు అధ్యక్షతన ఘనంగా నిర్వహించిన "మహాత్మా జ్యోతిబా పూలే ప్రతిభా పురస్కారాలు --2026" కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎస్‌సీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన మండల స్థాయి టాపర్లకు, ప్రధానోపాధ్యాయులకు ఈ సందర్భంగా ఆత్మీయ సన్మానాలు నిర్వహించారు.రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు విద్యార్థిని గుండమల్ల అక్షిత తల్లిదండ్రులను, పాఠశాల ప్రధానోపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యార్థిని గుండమల్ల అక్షిత మాట్లాడుతూ, "ఐఏఎస్ కావలనే మా తల్లిదండ్రుల కల. వారి ఆశయాన్ని నెరవేర్చేందుకు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవడానికి నిరంతరం శ్రమిస్తాను" అని తెలిపింది. ఆమె మాటలు సభలో ఉన్న వారిని ప్రేరణ కలిగించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,పలువురు విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ అందుకున్న పద్మజ రెడ్డి

**18 అధ్యాయాలు 700 శ్లోకాలు కంఠస్థం చేసి ప్రథమ స్థానంలో నిలిచిన పద్మజా రెడ్డి..సచ్చిదానంద స్వామీజీ చేతుల మీదుగా ఘన సన్మానం**






**పెబ్బేరు మే 11 ప్రభాత సూర్య:** ఆధ్యాత్మిక రంగంలో పెబ్బేరు పట్టణానికి చెందిన పద్మజా రెడ్డి అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన 'సంపూర్ణ భగవద్గీత పారాయణ' కార్యక్రమంలో ఆమె ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. పెబ్బేరు నివాసి కీ.శే. తలకంటి నరసింహారెడ్డి కుమార్తె అయిన పద్మజా రెడ్డి, భగవద్గీతలోని మొత్తం 18 అధ్యాయాలు, 700 శ్లోకాలను కంఠస్థం చేసి పారాయణ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా మైసూర్ అవధూత దత్త పీఠాధిపతి, ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ చేతుల మీదుగా మే 10, 2026న ఆమెకు ఘనంగా గోల్డ్ మెడల్‌తో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. గచ్చిబౌలిలో వేలాది మంది భక్తుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో పద్మజా రెడ్డి గీతా శ్లోకాలను స్పష్టంగా, దోషరహితంగా పఠించినందుకు స్వామీజీ ప్రత్యేకంగా అభినందిస్తూ ఆశీర్వచనాలు అందజేశారు. భగవద్గీత పట్ల ఆమె చూపిన శ్రద్ధ, క్రమశిక్షణ మరియు ఆధ్యాత్మిక నిబద్ధత పెబ్బేరు పట్టణానికి గర్వకారణమని స్థానికులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రధాని మా ఇంటికి రావడం గొప్ప విశేషం

### మరచిపోలేని అనుభూతిని పొందాం

### ఎక్స్ వేదికగా చంద్రబాబు, లోకేశ్ భావోద్వేగం

అమరావతి: హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తమ నివాసానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ రావడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ భావోద్వేగంగా స్పందించారు. సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పోస్టు చేస్తూ ప్రధాని పర్యటనను ప్రత్యేకమైన సందర్భంగా వారు అభివర్ణించారు. ప్రధాని మోదీకి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మీయ స్వాగతం పలకడం గొప్ప గౌరవంగా భావిస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ మేరకు సీఎం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. తమ కుటుంబం ఎప్పటికీ మర్చిపోలేని, ఒక మధుర జ్ఞాపకంగా నిలిచిపోయే సాయంత్రం ఇదని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ రోజు తమ నివాసంలో ప్రధాని మోదీకి ఆతిథ్యం ఇవ్వడం తమకు లభించిన గొప్ప గౌరవం, సంతోషమని చెప్పుకొచ్చారు. ఆప్యాయత, అనురాగంతో ప్రధాని తమతో గడిపిన ఈ సందర్భం తమ అందరికీ ఎంతో ప్రత్యేకమని వ్యాఖ్యానించారు. తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంలో మోదీ అందిస్తున్న నిరంతర ప్రోత్సాహానికి, మద్దతుకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు చెప్పారు. హైదరాబాద్‌లోని తమ ఇంటికి ప్రధాని మోదీని స్వాగతించడం గొప్ప విశేషమని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. మోదీ తమ కుటుంబానికి అందించిన ఆప్యాయత, ఆశీర్వాదాలకు కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబంలోని మూడు తరాలు ప్రధానితో కలిసి ఉండటం ముఖ్యంగా గుర్తుండిపోయే మధుర జ్ఞాపకమని చెప్పుకొచ్చారు. మోదీ.. తన కుమారుడు నారా దేవన్ష్‌ను ఆశీర్వదించడం నిజంగా గొప్ప అదృష్టమని తెలిపారు.


# సాంకతిక దినోత్సవం సందర్భంగా సీఎం శుభాకాంక్షలు



హైదరాబాద్: జాతీయ సాంకేతి దినోత్సవం సందర్భంగా శాస్త్రవేత్తలు, ఇంజినీర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. టెక్నాలజీ రంగంలో నూతన ఆవిష్కరణలకు ప్రజా ప్రభుత్వం పూర్తిగా మద్దతు ఇస్తుందని సీఎం తెలిపారు.'ప్రగతికి దారి చూపుతూ, భవిష్యత్తు తరాలకు ప్రేరణనిస్తున్న శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, పరిశోధకులు, ఆవిష్కర్తలందరికీ 'జాతీయ సాంకేతిక దినోత్సవం' సందర్భంగా శుభాకాంక్షలు. సమస్యలకు పరిష్కారాలు కనుగొనడం, భవిష్యత్ సవాళ్లను అధిగమించడం కోసం టెక్నాలజీ రంగంలో నూతన ఆవిష్కరణలకు ప్రజా ప్రభుత్వం పూర్తి స్థాయిలో మద్దతునిస్తుందన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకొని భారత టెక్నాలజీ శక్తిని ప్రపంచానికి చాటేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు' సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# భారతదేశ సాంకేతిక సామర్థ్యం ప్రపంచానికి చాటింది

## శాస్త్రవేత్తలు, ఇన్నోవేటర్లు చంద్రబాబు శుభాకాంక్షలు



అమరావతి:జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా శాస్త్రవేత్తలు, ఇన్నోవేటర్లు, యువతకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. పోఖ్రాన్ విజయంతో భారతదేశ సాంకేతిక సామర్థ్యం ప్రపంచానికి చాటిందని పేర్కొన్నారు. జ్ఞానం, పరిశోధన, ఆవిష్కరణల ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం పోస్టు పెట్టారు. భవిష్యత్తు టెక్నాలజీల కోసం ఆంధ్రప్రదేశ్‌లో బలమైన ఎకోసిస్టమ్ నిర్మించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్ర యువతను ప్రపంచ స్థాయి సాంకేతిక నిపుణులుగా తీర్చిదిద్దేందుకు భారీ స్థాయిలో డీప్‌టెక్ స్కిల్లింగ్ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర యువతకు క్వాంటమ్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ వంటి అత్యాధునిక రంగాల్లో శిక్షణ అందించనున్నట్లు సీఎం చెప్పుకొచ్చారు. 2026-27 నాటికి రెండు లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని 10 లక్షల మందికి విస్తరించే ప్రణాళికను రూపొందిస్తున్నామని అన్నారు. డిజిటల్ లెర్నింగ్, ఇండస్ట్రీ ట్రైనింగ్, గ్లోబల్ సర్టిఫికేషన్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వెల్లడించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నీలిట్, ఇన్నోవేషన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కేంద్రంలో క్వాంటమ్ కంప్యూటింగ్, ఏఐ, సెమీకండక్టర్ టెక్నాలజీలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ విద్యా సంవత్సరం నుంచే కార్యకలాపాలు ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. విద్యార్థులు, పరిశోధకులకు వరల్డ్ క్లాస్ ల్యాబ్స్ అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఎన్‌పిటెల్ జాతీయ పరీక్షల్లో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు 4 గోల్డ్, 14 సిల్వర్ మెడల్స్ సాధించడం రాష్ట్ర ప్రతిభకు నిదర్శనమని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. ఆధునిక టెక్నాలజీ కోర్సుల్లో మరింత మంది విద్యార్థులు పాల్గొని ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. క్వాంటమ్ వ్యాలీ విజన్ ద్వారా భవిష్యత్ టెక్నాలజీలకు సిద్ధమయ్యే రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రపంచ స్థాయి పరిశోధన, సాంకేతిక నైపుణ్యాలు, స్టార్టప్ అవకాశాలు, ఇండస్ట్రీ కనెక్టివిటీతో ఏపీని టెక్నాలజీ హబ్‌గా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర యువతలో నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా ప్రపంచ మార్కెట్ అవసరాలకు తగిన మానవ వనరులను తయారు చేయాలని తమ ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఆర్మూర్ సొసైటీకి తాళం

## ధాన్యంతరలించక పోవడంపై రైతుల నిరసన

నిజామాబాద్: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ సొసైటీ పరిధిలోని రాంపూర్ గ్రామంలో నెలరోజులుగా ధాన్యం కోసి కల్లాల్లో వేసి తూకం చేసిన కూడా లారీల కొరతతో ఎక్కడి ధాన్యం అక్కడే ఉందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాంపూర్ గ్రామస్తులు ఆర్మూర్ సొసైటీకి సోమవారం తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. సొసైటీ నిర్వాహకులు లారీ యజమానులతో కుమ్మక్కై లారీలను తమ గ్రామానికి పంపడం లేదని, మిగతా గ్రామాలకు ప్రతీరోజు ఒకటి, రెండు లారీలను పంపుతూ ధాన్యం సేకరిస్తున్నారని, తమ గ్రామం పై వివక్ష ఎందుకు చూపిస్తున్నారని సొసైటీ చైర్మన్ ని నిలదీశారు. ధాన్యం రోజుల తరబడి కల్లాల్లో ఉండడం వల్ల తరుగు రూపంలో క్వింటానికి 10 కిలోల వరకు తరుగు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లారీలను పంపి కొరతను తీరుస్తానని నిర్వాహకులు హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించి రెండు రోజులలో లారీలను తీసుకొని రాకుంటే ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద గ్రామస్తులము అందరం కలిసి ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

# లంచం మేసిన కేసులో కార్యదర్శి పట్టివేత

## సహకరించిన సర్పంచ్ భర్త కూడా అరెస్ట్

సిద్దిపేటమే11(ఆర్ఎన్ఎ): లంచిం మేసిన మరో ప్రభుత్వ ఉద్యోగని ఎసిబి పట్టుకుంది. బాధితుడి ప్లాట్‌లో నుంచి వెళ్తున్న డైనేజీ పైప్‌లైన్ ను తొలగించేందుకు లంచం తీసుకున్న పంచాయతీ కార్యదర్శిని ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి గడ్డం రాజాగౌడ్ రూ.10 వేలు తీసుకుంటూ పట్టుబడ్డారు. మధ్యవర్తిగా ఉన్న సర్పంచ్ భర్త గొల్లపల్లి ఆంజనేయులును సైతం పట్టుకుని కేసు నమోదు చేశారు. ఇద్దరిని అరెస్టు చేసి హైదరాబాద్ కోర్టులో హాజరుపరిచామని ఏసీబీ అధికారులు వివరించారు.

# వేసవి కాలంలో విద్యార్థినిలకు క్యాంప్

### ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి

### మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్



**పెబ్బేరు మే 11 ప్రభాత సూర్య:** తెలంగాణ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో 15 రోజుల సమ్మర్ క్యాంప్ ను కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారిని పద్మా రెడ్డి ఆధ్వర్యంలో ఎంఈఓ జయరాములు, మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందని పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగిందని వివరించారు. పెబ్బేరు కేజీబీవీలో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్స్ ల్యాబ్, ఆటపాటలకు సంబంధించిన అన్ని రకాల గేమ్స్ కిట్స్, పౌష్టికాహారం తో పాటు, శుద్ధ నీటి సౌకర్యం, తదితరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు ఆటపాటలతో పాటు విద్యలో రాణించాలని శక్తివంతమైన విద్యార్థినిలుగా ఉన్నత విద్యలను అభ్యసించి మంచి ఉద్యోగాలు సంపాదించుకొని వనపర్తి జిల్లా పేరును నిలబెట్టాలని, ఆకాంక్షించారు. అనంతరం ఎస్ఓ పద్మా రెడ్డి మాట్లాడుతూ పెబ్బేరు కస్తూర్బా గాంధీ పాఠశాలలో 15 రోజుల సమ్మర్ క్యాంప్ లో వనపర్తి జిల్లాలోని 15 కేజీబీవీ ల నుండి 120 మంది విద్యార్థుల తో అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం చే విద్యార్థినిలకు మ్యూజిక్, డాన్స్, పెయింటింగ్, కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, స్పీడ్ మాథ్స్, యోగ మరియు కరాటే వంటి స్కిల్స్ నేర్పించడం జరుగుతుందని విద్యార్థినిలు చక్కగా ఆసక్తితో నేర్చుకోవాలని సమ్మర్ క్యాంప్ ను కూల్ క్యాంపుగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర, జి సి ఈ ఓ ఇందిరా దేవి, నరసింహా గౌడ్, స్రవంతి, అధ్యాపక బృందం విద్యార్థినిలు పాల్గొన్నారు.

# నిరసన తెలుపుతున్న టీ ఆర్ ఎస్ నేతలు



**తుర్కపల్లి, మే 11 ప్రభాతసూర్య:** భూ నిర్వాసితులకు నష్ట పరిహారం అందజేసిన తరువాతనే పనులను ప్రారంభించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో భూనిర్వాసితులు నిరసన వ్యక్తం చేశారు ,డబ్బులు ఇవ్వకుండా పనులు ఏమిటని అన్నారు .ఎలా మొదలు పెడతారని చేతిలో చిల్లి గవ్వ పెట్టకుండా పనులు ఎలా మొదలుపెడతారని మమ్మల్ని రోడ్డుమీద పడేస్తారా అంటూ గంధమాల రిజర్వాయర్ భూ నిర్వాసితులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులకు నిర్వాసితులు మనోవేదనను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా కల్లూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ 80 ఎకరాలకే పరిహారమా రిజర్వాయర్ కింద వేల ఎకరాలు సేకరిస్తుండగా కేవలం 80 ఎకరాలకు మాత్రమే పరిహారం చెల్లించి పనులు ప్రారంభించడం పై అగ్రహాన్ని వ్యక్తం చేశారు. మిగిలిన బాధితుల నష్టపరిహారం గురించి అధికారులను అడిగితే పట్టించుకోవడంలేదని ,తమకు న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు .గంధ మల్ల లోని ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రం ప్రారంభించి 10 రోజులు గడుస్తున్న కేవలం 3 లారీల ధాన్యం మాత్రమే తరలించడంపై ఆయన అధికారులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు లారీల కొరత కొనుగోలు చేసిన ధాన్యం కేంద్రాల్లోనే పేరు పోయిందని, రైతు ఏరుపు ప్రభుత్వానికి మంచిది కాదని అన్నారు.చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ప్రభలుగాలు కలిపిన ప్రభుత్వం క్షేత్రస్థాయిలో రైతులను ముంచుతోందన్నారు అకాల వర్షాలు తరుముకొస్తున్న ధాన్యం తరలించకపోవడం దారుణమని అన్నారు.వెంటనే లారీల కొడుతున్న అధిగమించి జర్నీ బ్యాగులను అందుబాటులో ఉంచాలన్నారు. క్వింటాలకు నాలుగు కిలోల తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్నారని అన్నారు. రైతుల నుంచి అక్రమంగా వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు కంటనీరు పెడితే ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని వెంటనే ధాన్యం కొనుగోలు ముమ్మరం చేయకపోతే బాధితులతో కలిసి కలెక్టరేట్ను దిగ్బందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బద్దు నాయక్,మోతీరాం నాయక్, రాగుల లక్ష్మి రామచంద్రం, మండల సెక్రటరీ జనరల్ పరమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మోర్తాడ్‌లో రైతుల రహదారి ధర్నా

## ధాన్యం కొనుగోళ్లు,తరుగుదోపిడీపై నిరసనలు

## అధికారులు స్పందించడం లేదన్న మాజీమంత్రి వేముల



నిజామాబాద్,మే11: ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా చేపట్టాలని, తరుగు దోపిడీని అరికట్టాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో సోమవారం రైతులతో కలిసి జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల సమస్యలపై కలెక్టర్‌కు, మంత్రులకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదన్నారు. దొడ్డు రకం ధాన్యానికి గ్రేడ్ వన్ ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కల్లాల్లో ధాన్యాన్ని తరలించేందుకు లారీల కొరన్న తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. లేదంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.వడ్ల కొనుగోళ్ల పక్రియ నత్తనడకన సాగుతున్నదని ప్రశాంత్‌రెడ్డి అన్నారు. పంటను అమ్ముకోవడానికి రైతులు నెలరోజులుగా ఇబ్బందులు పడుతున్నారని, దీనికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని మండిపడ్డారు. మూడు రోజులుగా పలు కొనుగోలు కేంద్రాలను స్వయంగా సందర్శించానని, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావడానికి రైతు నిరసన, ధర్నా కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేస్తామని ప్రకటించి కేంద్రాలు తెరిచే సరికి 15 రోజులు, గన్నీ బ్యాగులు వచ్చేసరికి వారం, కాంటా పెట్టేసరికి మరో వారం అన్నట్లుగా 20 రోజుల పాటు కావాలనే జాప్యం చేసిందని ఆరోపించారు. మద్దతు ధర రూ.2,390 ఉండగా ప్రభుత్వ జాప్యం భరించలేక రైతులు గత్యంతరం లేక ప్రైవేట్ వ్యక్తులకు రూ.1,750 నుంచి రూ. 1900లకే అమ్ముకుంటున్నారని, దీంతో ఎకరాకు సుమారు రూ.15వేలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైస్‌మిల్లర్లు ప్రభుత్వాన్ని శాసిస్తున్నారని, తరుగు పేరుతో 40 కిలోలకు 5 కిలోల అదనపు వడ్లు (క్వింటాలుకు 12.5 కిలోలు) దోచుకుంటున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ఇది కేవలం 1.5 కిలోలు మాత్రమే ఉండేదని గుర్తు చేశారు. ల్గ÷తుల సమస్యలపై మాట్లాడేందుకు కలెక్టర్‌కు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయడంలేదని, కనీసం స్పందించే తీరిక కూడా లేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వ పాలసీలో భాగమేనని పేర్కొన్నారు. వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలని, రవాణాకు లారీలను పెంచాలని, గన్నీ బ్యాగుల కొరత తీర్చాలని, తరుగును తగ్గించి, పాత పద్ధతిలోనే వడ్లు సేకరించాలని, దొడ్డు రకానికి గ్రేడ్ -1 రేటుతో పాటు రూ.500 బోనస్ వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన పోరాడేందుకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచి రైతులకు న్యాయం చేసే వరకు విశ్రమించేది లేదని స్పష్టం చేశారు.

# మీ కొడుకు లైంగిక దాడి చేస్తే క్షమించవద్దు

### సంచలనంగా సునీతా కృష్ణన్ పోస్ట్

హైదరాబాద్: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కొడుకు బండి సాయి భగీరథ్ ఓ బాలికపై లైంగికదాడి యత్నానికి పాల్పడిన వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తిస్తున్నసంగతి తెలిసిందే. ఈ ఘటనలో బండి సాయి భగీరథ్‌పై హైదరాబాద్ నగరంలోని పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైంది. మరోవైపు ఈ కేసు విచారణకు రాష్ట్ర ప్రభుత్వం సిట్‌ను కూడా ఏర్పాటుచేసింది. ఈ క్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహిత, సంఘసేవకురాలు సునీతా కృష్ణన్ తల్లిదండ్రులకు సూచనలు చేస్తూ ట్వీట్ చేశారు. 'తల్లిదండ్రులందరినీ అభ్యర్థిస్తున్నా.. ఒక వేళ మీ కొడుకు లైంగిక దాడులు చేస్తే అతన్ని కాపాడే ప్రయత్నం చేయకండి. ఇలాంటి తప్పులు చేస్తే శిక్ష అనుభవించక తప్పదని వారికి తెలిసేలా చేయడం వల్ల సమాజానికి మీరు గొప్ప సేవ చేసినవారవుతారని' సునీతాకృష్ణన్ ట్వీట్ చేశారు. సునీతాకృష్ణన్ బండి సంజయ్ కుమారుడి కేసును గుర్తు చేస్తూ పరోక్షంగా చేసిన ఈ ట్వీట్ అందరినీ ఆలోచింప జేస్తుంది.

# బండి కుమారుడిని ఎందుకు అరెస్ట్ చేయరు

## రేవంత్ కుమ్మక్కయ్యారన్న అనుమానం

## శాసన మండలి సభ్యులు తక్కెళ్లపల్లి రవీందర్ రావు

హైదరాబాద్: బాలికపై లైంగికదాడి కేసులో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్‌ను పోలీసులు ఇంకా ఎందుకు అరెస్టు చేయడం లేదని శాసన మండలి సభ్యులు తక్కెళ్లపల్లి రవీందర్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రతిరోజూ దేశం కోసం, ధర్మం కోసం పోరాడుతున్నానని చెప్పే కేంద్రమంత్రి, తన కుమారుడు అఘాయిత్యం చేస్తే ఏమీ జరగలేదని వెనకేసుకు రావడం దారుణమన్నారు. పైగా ఇంత జరిగాక కూడా ఆయన ఏమీ ఎరుగనట్లు ప్రధాని సభలో పాల్గొనడం సిగ్గుచేటన్నారు. 'బేటీ బచావో' అంటూ నినాదాలిస్తూ నీతి వాక్యాలు పలికే బీజేపీ నేతలు, తమ కేంద్రమంత్రి ఒక మైనర్ ఆడపిల్ల పట్ల చేస్తున్న కుట్రలను ఖండించాలన్నారు.

# రియల్‌ఎస్టేట్‌లోకి వెల్లువెత్తిన పెట్టుబడులు

దేశీ రియల్ ఎస్టేట్ రంగంలోకి గత రెండేళ్లుగా భారీ స్థాయిలో పెట్టుబడులు వెల్లువెత్తాయి. 2024 నుండి 2026 తొలి త్రైమాసికం వరకు 30.7 బిలియన్ డాలర్లు వచ్చాయి. డిమాండ్ పటిష్టంగా ఉన్న నేపథ్యంలో మరి కొన్నేళ్ల పాటు ఇదే తీరు కొనసాగొచ్చనే అంచనాలు నెలకొన్నాయి. రియల్టీ సేవల సంస్థ సీబీఆర్‌ఈ, పరిశ్రమల సమాఖ్య సీఐఐ రూపొందించిన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం రాబోయే రోజుల్లో భారత రీట్ (రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్) మార్కెట్ మరింత విస్తరించనుంది. పెద్ద ఎత్తున రీట్స్ లిస్టింగ్‌కి రానుండటంతో డెవలపర్స్‌కి నిధుల లభ్యత పెరగనుంది. పరిశ్రమ రుణ రూపంలో సమకూర్చుకున్న నిధుల పరిమాణం 2024--2026 తొలి త్రైమాసికం మధ్య కాలంలో 146 బిలియన్ డాలర్ల స్థాయిని దాటింది. ట్రస్టీ షిప్స్, బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు, ఇతరత్రా సంస్థలు ఈ నిధులను సమకూర్చాయి.



**రిపోర్ట్‌లో మరిన్ని విశేషాలు..**

మొత్తం రుణాల్లో మూడు ప్రధాన నగరాలైన ముంబై, ఢిల్లీ--ఎన్‌సీఆర్, బెంగళూరు వాటా 60 శాతం పైగా ఉంది. ప్రథమ శ్రేణిలోకి రాని నిర్దిష్ట నగరాల వాటా 8 శాతంగా ఉంది. మెట్రోల పరిధి దాటి ఇతర ప్రాంతాలపైనా ఇన్వెస్టర్ల ఆసక్తి పెరుగుతోందనడానికి ఇది నిదర్శనం. కమర్షియల్ రియల్ ఎస్టేట్‌కి బ్యాంకు రుణాలు 2025 మార్చి నుంచి 2026 ఫిబ్రవరి మధ్యకాలంలో వార్షిక ప్రాతిపదికన 16 శాతం పెరిగాయి. ఎన్‌బీఎఫ్‌సీలు ఇచ్చిన రుణాలు 2025 సెప్టెంబర్ నాటికి అయిదేళ్ల గరిష్ట స్థాయి అయిన రూ. 1 లక్ష కోట్ల మార్కును దాటాయి. రియల్ ఎస్టేట్ వ్యవస్థకు రీట్స్ కీలకంగా మారుతున్నాయి. దేశీయంగా పెట్టుబడులు స్థిరంగా వస్తుండటం, భౌగోళికరాజకీయ అనిశ?చతుల నడుమ గ్లోబల్ ఇన్వెస్టర్లు కూడా కొంత మేర ఇన్వెస్ట్ చేస్తుండటంలాంటి అంశాలు పెట్టుబడుల రాకకు దోహదపడనున్నాయి. ఆఫీస్, లాజిస్టిక్స్, డేటా సెంటర్స్ మొదలైన వాటిల్లో దీర్ఘకాలికంగా పెట్టుబడుల వృద్ధికి అవకాశాలు ఉన్నాయి. ధరల పెరుగుదల, అంతర్జాతీయంగా అనిశ?చతిలాంటి సవాళ్లు ఉన్నప్పటికీ పరిశ్రమ నిర్మాణాత్మకంగా పరివర్తన చెందుతుండటం, పారదర్శకత మెరుగుపడుతుండటం, వివిధ వనరుల ద్వారా నిధులు లభిస్తుండటంలాంటి అంశాల వల్ల పెట్టుబడులకు రియల్టీ రంగం ఆకర్షణీయమైన గమ్యస్థానంగా కొనసాగనుంది.

# ఫోన్ ధరలకు కళ్లెం.. క్వాల్‌కామ్ నయా చిప్‌సెట్లు




న్యూఢిల్లీ: టెక్నాలజీ దిగ్గజం క్వాల్‌కామ్.. మధ్య శ్రేణి ప్రీమియం, దిగువ శ్రేణిలో మొబైల్ ఫోన్ల కోసం కొత్త తరం చిప్‌సెట్లను తీసుకొచ్చింది. పెరుగుతున్న ఫోన్ల ధరలపై ఆందోళనల నేపథ్యంలో ఈ నయా చిప్‌లు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. కాగా, స్నాప్‌డ్రాగన్ 6 జెన్ 5, స్నాప్‌డ్రాగన్ 4 జెన్ 5 చిప్‌సెట్లు.. బ్యాటరీ లైఫ్‌ను పెంచుతాయని, మొబైల్ పనితీరును మెరుగుపరుస్తాయని, అడ్వాన్స్ కనెక్టివిటీకి మద్దతిస్తాయని క్వాల్‌కామ్ టెక్నాలజీస్ సీనియర్ ఉపాధ్యక్షుడు క్రిస్ పాట్రిక్ తెలిపారు. 'చిప్‌ల సరఫరా పరిమితమైంది. డివైజ్‌ల విలువ పెరిగిపోతున్నది. ఈ తరుణంలో యూజర్ల అవసరాలకు తగ్గట్టుగా అందుబాటు ధరల్లో ఏఐ వినియోగానికి సరిపడే చిప్‌సెట్లను మొబైల్ తయారీ కంపెనీల కోసం ఆవిష్కరించాం' అని ఈ సందర్భంగా తెలిపారు. కెమెరా, గేమింగ్ ఎక్స్‌పీరియన్స్ మొదలగునవి బాగుంటాయన్నారు. మొత్తానికి చైనా స్మార్ట్‌ఫోన్ల తయారీదారులు ఒప్పో, రియల్‌మీ, షియామీ తదితర సంస్థలతో క్వాల్‌కామ్ ఒప్పందాలు కుదుర్చుకున్న నేపథ్యంలో ఈ ఆధునిక చిప్‌లతో కొత్త మాడళ్ల రేట్లు తగ్గొచ్చు అంటున్నారు.

# ఫోర్స్ సరికొత్త 'ట్రావెలర్ ఎన్' సిరీస్




భారతీయ అతిపెద్ద వ్యాన్ తయారీ సంస్థ ఫోర్స్ మోటార్స్, తన ఐకానిక్ ట్రావెలర్ ప్లాట్‌ఫారమ్‌ను మరింత మెరుగుపరుస్తూ కొత్త 'ఫోర్స్ ట్రావెలర్ ఎన్' సిరీస్‌ని ఆవిష్కరించింది. అంబులెన్స్‌లు, స్కూల్ బస్సులు, డెలివరీ వాహనాల కోసం రూపొందించిన ఈ కొత్త శ్రేణితో 'షేర్డ్ ప్యాసింజర్' మొబిలిటీ విభాగంలో తన ఆధిపత్యాన్ని మరింత బలోపేతం చేయాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. కొత్త 'ట్రావెలర్ ఎన్'లో డిజిటల్ క్లస్టర్, 9--అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్, మెరుగైన ఎన్‌వీహెచ్ (నాయిస్, వైబ్రేషన్, హార్‌ఈ?షనెస్) టెక్నాలజీ, అధునాతన హెచ్‌వీఏసీ సిస్టమ్, ఎర్గోనామిక్ సీట్లు వంటి ఫీచర్లను అందుబాటులోకి తెచి?చంది. అలాగే రోబోటిక్ మాన్యుఫ్యాక్చరింగ్, ఆటోమేటెడ్ డోర్ హెమ్మింగ్ టెక్నాలజీ ద్వారా బిల్డ్ క్వాలిటీ, స్ట్రక్చరల్ ఇంటిగ్రిటీని పెంచింది. ఈ వాహనాల్లో బీఎస్--4 స్టేజ్2 ఉద్గార ప్రమాణాలకు అనుగుణమైన ఎఫ్‌ఎం 2.6 సీఆర్ ఇంజిన్‌ను అమర్చారు. వాహన యజమానుల కోసం 'ఫోర్స్ కేర్' కింద పొడిగించిన వారంటీ, 'ఐ--పల్స్' ద్వారా రియల్--టైమ్ వెహికల్ ట్రాకింగ్ వంటి సేవలను సంస్థ అందిస్తోంది. ఈ నెల(మే) రెండోవారం నుంచి బుకింగ్‌లు ప్రారంభం కానున్నాయి.

# టాటా కర్వ్ ఈవీ కొత్త మోడల్ లాంచ్



టాటా మోటార్స్ తన ఎలక్ట్రిక్ వాహనాల పోర్ట్‌ఫోలియోను మరింత బలోపేతం చేస్తూ, తన కర్వ్ ఈవీలో సరికొత్తగా 'సిరీస్ ఎక్స్' శ్రేణిని మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ మోడల్ ప్రారంభ ధరను రూ.16.99 లక్షలుగా (ఎక్స్ షోరూమ్ వద్ద) కంపెనీ నిర్ణయించింది. ఈ సిరీస్‌లో అకంప్లిష్డ్ ఎక్స్ 55, ఎంపవర్డ్ ఎక్స్ 55 అనే రెండు వేరియంట్లను పరిచయం చేసింది. వీటిలోని 55 కిలోవాట్ సామర్థ్యం కలిగిన బ్యాటరీ ఏకంగా 502 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. రియల్ వరల్డ్ కండిషన్స్ లో ఈ బ్యాటరీ సుమారు 400 కిలోమీటర్ల వరకు రేంజ్ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. లెవెల్-2 ఏడీఏఎస్, 360-డిగ్రీ కెమెరా, పానోరామిక్ సన్‌రూఫ్, హర్మాన్ సినిమాటిక్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ వంటి ప్రీమియం ఫీచర్లు ఇందులో ఉన్నాయి. వినియోగదారుల నమ్మకాన్ని పెంచేందుకు బ్యాటరీపై 15 ఏళ్ల (లైఫ్--టైమ్) హెచ్‌వీ బ్యాటరీ వారంటీని టాటా మోటార్స్ అందిస్తోంది. మిడ్-ఎస్‌యూవీ విభాగంలో ఎలక్ట్రిక్ మొబిలిటీని మరింత చేరువ చేయడమే లక్ష్యంగా 'సిరీస్ ఎక్స్' శ్రేణి విడుదల చేసినట్లు టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ సీఈఓ వివేక్ శ్రీవత్స తెలిపారు. ఈ కారు ఐదు ఆకర్షణీయమైన రంగులతో పాటు ఐకానిక్ 'డార్క్' ఎడిషన్‌లోనూ లభించనుంది.

# వెండి వెలుగులు

న్యూఢిల్లీ, : బంగారం, వెండి ధరలు మరింత పెరిగాయి. క్రూడాయిల్, డాలర్ తగ్గుముఖం పట్టడంతో మదుపర్లు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాలకు మళ్లించడంతో వరుసగా రెండోరోజూ గురువారం వీటి ధరలు అధికమయ్యాయి. న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం బంగారం ధర రూ.600 అందుకొని రూ. 1.56 లక్షలకు చేరుకున్నది. పసిడితోపాటు వెండి పరుగులు పెట్టింది. కిలో వెండి ఏకంగా రూ.7 వేలు అధికమై రూ.2,61,500 పలికింది. పారిశ్రామిక వర్గాల నుంచి వెండికి డిమాండ్ అధికం కావడంతో వరుసగా నాలుగో రోజూ కూడా ఎగబాకిందని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. వరుసగా రెండు రోజుల్లో బంగారం రూ.3,500 ఎగబాకగా, వెండి రూ.10 వేలు పుంజుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 4,734.28 డాలర్లకు చేరుకోగా, వెండి ఐదు శాతం బలపడి 81.35 డాలర్లకు ఎగబాకింది.

## టెలికాం ఫిర్యాదుల పరిష్కారానికి కొత్త నిబంధనలు

**4వ సవరణ, నియమ నిబంధనల ముసాయిదా విడుదల చేసిన ట్రాయ్**

**గతంలో ఐవీఆర్ కాల్స్ ద్వారా ఫిర్యాదులు, పరిష్కారంకు జాప్యం**

**చాట్‌బాట్‌లు, యాప్‌ల ద్వారా ఇక వేగవంతమైన పరిష్కారం**

న్యూఢిల్లీ: ఫోన్ కాల్స్ డ్రాప్ అవుతున్నాయా? డేటా స్పీడ్ రావడం లేదా? బిల్లుల్లో తప్పులున్నాయా? ఇకపై ఇలాంటి టెలికాం ఫిర్యాదుల పరిష్కారం కోసం గంటల తరబడి కస్టమర్ కేర్ ప్రతినిధి కోసం వేచి చూడాల్సిన అవసరం లేదు. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ప్రతిపాదించిన 'టెలికాం వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార (నాల్గవ సవరణ) నిబంధనలు--2026' వినియోగదారుడికి మరింత ఉపశమనం ఇవ్వనున్నాయి. ఇందుకు సంబంధించిన నిబంధనలను విడుదల చేసినట్లు గురువారం కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ ప్రకటనలో తెలిపింది. నెట్‌వర్క్ సమస్యలు, డేటా సమస్యల పరిష్కారం కోసం గతంలో ఫిర్యాదు చేయాలంటే కేవలం కాల్ సెంటర్‌కు ఫోన్ చేయడం లేదా ఎస్‌ఎంఎస్ పంపడం మాత్రమే ప్రధాన మార్గాలుగా ఉండేవి. ఫిర్యాదు చేసిన తర్వాత దాని పరిస్థితి ఏమిటో తెలుసుకోవడానికి కస్టమర్ కేర్‌కు మళ్లీ మళ్లీ ఫోన్ చేయాల్సిన అవసరం ఉండేది. ఓ పక్క పరిష్కారం కాకపోవడం, మరోపక్క ఫిర్యాదు నమోదు అయ్యిందో లేదో తెలుసుకునేందుకే గంటల కొద్దీ ఐవీఆర్ కాల్‌లో వెయిట్ చేయాల్సి వచ్చేది. చేసిన ఫిర్యాదు ఎన్ని రోజులకు పరిష్కారం అవుతుందో తెలియని పరిస్థితులు ఉండేవి.

**కొత్త నిబంధనలు ఇలా**

కొత్త నిబంధనల ప్రకారం.. ప్రతి టెలికాం కంపెనీ తప్పనిసరిగా తమ మొబైల్ యాప్, అధికారిక వెబ్‌సైట్, ఏఐ ఆధారిత చాట్‌బాట్‌ల ద్వారా ఫిర్యాదులను స్వీకరించాలి.
వినియోగదారుడు ఏ మాధ్యమం ద్వారా ఫిర్యాదు చేసినా, దానికి ఒకే విధమైన 'యూనిక్ ఫిర్యాదు నెంబర్‌ను కేటాయించాలి. రియల్ టైమ్ ట్రాకింగ్ ద్వారా మనం చేసిన ఫిర్యాదు ఏ దశలో ఉందో తెలుసుకోవచ్చు.

# అమ్మకాల్లో రికార్డ్..

## ఒక్క నెలలో 26 లక్షల వాహనాలు!




భారత ఆటోమొబైల్ రంగం 2026-27 ఆర్థిక సంవత్సరాన్ని ఘనంగా ప్రారంభించింది. దేశీయంగా వాహన రిటైల్ విక్రయాలు ఈ ఏప్రిల్‌లో ఆల్‌టైమ్ రికార్డును సృష్టించాయి. గత నెలలో మొత్తం 26,11,317 వాహనాలు అమ్ముడయ్యాయి. గత ఏడాది (2025) ఇదే నెలలో నమోదైన 23,12,221 యూనిట్లతో పోలిస్తే ఇది 12.94 శాతం వృద్ధి అని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్ (ఫాడా) మంగళవారం వెల్లడించింది. జీఎస్టీ 2.0 అమలు, ఆర్‌బీఐ వడ్డీ రేట్ల తగ్గింపు, రబీ పంటల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పెరిగిన నగదు లభ్యత, వివాహాల సీజన్ వంటి అంశాలు ఈ వృద్ధికి ప్రధాన కారణాలని ఫాడా వివరించింది. భారత ఆటో రిటైల్ రంగం 2026--27 ఆర్థిక సంవత్సరాన్ని బలంగా ప్రారంభించిందని ఫాడా ఉపాధ్యక్షుడు సాయి గిరిధర్ తెలిపారు. 2026 ఏప్రిల్‌లో మునుపెన్నడూ లేని విధంగా 26,11,317 యూనిట్ల విక్రయాలతో దాదాపు 13 శాతం వృద్ధిని నమోదు చేయడం విశేషమన్నారు. ఈ గణాంకాలు కేవలం సంఖ్యలు మాత్రమే కావని, భారత వినియోగ మార్కెట్‌లో వస్తున్న కీలక మార్పులకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "గత కొన్నాళ్లుగా మెట్రో నగరాలకే పరిమితమైన వాహనాల జోరు ఇప్పుడు పల్లెలకు పాకింది. పట్టణ ప్రాంతాల్లో 7.11 శాతం వృద్ధి నమోదైతే, గ్రామీణ ప్రాంతాల్లో ఏకంగా 20.40 శాతం వృద్ధి కనిపించడం విశేషం. ఎస్‌యూవీల హవా కొనసాగుతున్నప్పటికీ, చిన్న కార్ల విభాగంలో మళ్లీ కొనుగోళ్లు పెరగడంతో 'వ్యక్తిగత మొబిలిటీ' విభాగం పుంజుకుంది. వినియోగదారులు కేవలం పెట్రోల్, డీజిల్‌పైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ ఇంధనాల వైపు మొగ్గు చూపుతున్నారు. విక్రయాల్లో సీఎన్‌జీ (సీఎన్‌జీ) వాటా 22.62% ఉండగా, ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వాటా 5.77 శాతానికి మెరుగుపడటం సానుకూల పరిణామం" అని వెల్లడించారు. రాబోయే మూడు నెలల్లో వాహన విక్రయాల వృద్ధిపై సగానికి పైగా (50.90 శాతం) డీలర్లు ధీమాతో ఉన్నారని ఫాడా తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన నగదు లభ్యత, ఖరీఫ్ సీజన్ సానుకూలతలు ద్విచక్ర వాహన విభాగానికి ఊతమిస్తాయని అంచనా వేసింది. మే నెలలో వివాహాల సీజన్ కారణంగా ప్యాసింజర్ వాహనాల బుకింగ్‌లు బలంగా ఉంటాయని, జూన్--జూలై నెలల్లో విక్రయాలు సాధారణ స్థితికి చేరుకోవచ్చని పేర్కొంది. అయితే, తీవ్రమైన వడగాల్పులు, పశి?చమ ఆసియా ఉద్రిక్తతల వల్ల పెరిగే ఇంధన ధరలు మరియు వాణిజ్య వాహనాల విభాగంలో నగదు లభ్యత (లిక్విడిటీ) వంటి సవాళ్లను నిశితంగా గమనించాల్సి ఉంటుందని ఫాడా స్పష్టం చేసింది.

# కేంద్ర ప్రభుత్వ పథకం కింద ఎస్‌బీఐ రుణాలు

ముంబై: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'అత్యవసర రుణ హామీ పథకం (ECLGS) 5.0' కింద ఎస్‌బీఐ కస్టమర్లకు పెద్ద మొత్తంలో రుణ సాయం లభించనుంది. ఈ పథకం కింద తమ కస్టమర్లకు రూ.70,000 నుంచి రూ.80,000 కోట్ల వరకు రుణాలు అందుబాటులో ఉంటాయని ఎస్‌బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి ప్రకటించారు. విడుదలైన మార్గదర్శకాలు ప్రకారం.. తమ కస్టమర్లలో ఎవరికి ఈ పథకం కింద రుణ అర్హత ఉందో తెలిసిందన్నారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులతో నౌకా రవాణాకు ఆటంకాలు ఏర్పడి, సమస్యలను ఎదుర్కొంటున్న పరిశ్రమలకు మూలధన నిధుల మద్దతుకు గాను కేంద్ర ప్రభుత్వం రూ.2.55 లక్షల కోట్లతో ఈసీఎల్‌జీఎస్ 5.0 పథకాన్ని మంగళవారం ప్రకటించడం తెలిసిందే. ఈ పథకం కింద ఎయిర్‌లైన్స్‌కు రూ.5,000 కోట్లను పక్కన పెట్టగా, మిగిలిన రూ.2.50 లక్షల కోట్లను ఎంఎస్‌ఎంఈలతోపాటు, సమస్యలను ఎదుర్కొంటున్న ఇతర వ్యాపార సంస్థల రుణాల కోసం కేటాయించారు. పశ్చిమాసియా ఘర్షణల ప్రభావం చాలా రంగాలపై విస్తృతంగా ఉన్నట్టు శెట్టి చెప్పారు. ఈసీఎల్‌జీఎస్ పథకాన్ని సకాలంలో తీసుకొచ్చిన చురుకైన చర్యగా పేర్కొన్నారు. అయితే, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ రుణం తీసుకుంటారని చెప్పలేమన్నారు. ఈ పథకానికి అమలుకు సంబంధించి నిర్వహణ అంశాలను బ్యాంక్‌లు వచ్చే 8--10 రోజుల్లో పరిష్కరించుకుంటాయని తెలిపారు. బ్యాంకింగ్ అంతటా మొత్తం మీద 1.1 కోట్ల మంది లబ్దిదారులు ఈ పథకం కింద ప్రయోజనం పొందుతారని చెప్పారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.